ఆంధ్రపత్రిక.

316842

The Andhra Patrika, Madras, | Regd No. 1118 Vol 34 No 60 TUESDAY 10th JUNE 1947 వెల ఒకఅణా | Founder: K. Nageswara Rao

ఇది పఠాన్ జాతి భవిష్యత్తు అటో ఇటో తేలనున్న క్లిష్ట సమయం

ఉత్తమనిర్ణయాలు చేయవలెనని రాష్ట్రప్రజలకు గఫర్ ఖాన్ విజ్ఞప్తి

అన్యులప్రాజాపత్యం పనికిరాదని హెచ్చరిక

"పెషావర్, జూన్ 8: "ఇది మన పఠాన్‌జాతి భవిష్యత్తు అటో ఇటో తేలబోతున్న క్లిష్టసమయం. ఇట్టి సమయంలో క్షణికఉద్రేకాలకు లొంగిపోకుండా ప్రస్తుతపరిస్థితిని ప్రశాంతంగానూ, జాగ్రతగానూ పరిశీలించి, సమస్తప్రజలకూ ఉపయుక్తమైన ఉత్తమ నిర్ణయాలు చేయవలసిందని నా పఠాన్ సోదరులందరికీ ప్రత్యేకించి విజ్ఞప్తిచేస్తున్నాను," అని సరిహద్దు నాయకుడు ఖాన్ అబ్దుల్ గఫర్‌ఖాన్‌గారు ఈ రోజు పత్రికాప్రతినిధుల సమావేశంలో ప్రసంగించారు. ఈ సమావేశం సరిహద్దుప్రధాని డా॥ ఖాన్‌సాహెబ్ గారి నివాసంలో జరిగింది.

"స్వాతంత్ర్యసాధనకు మనం ఎంతెంత త్యాగంచేశామో లోకవిదితమే. మనం చేసిన త్యాగాలను తలచుకొని పఠాన్‌జాతి గర్విస్తున్నది; సంతోషిస్తున్నది. ఇంత త్యాగం చేసిన మనపై ఎవరో ఇతరులు వచ్చి ఆధ్వర్యం వహిస్తారనుకోవడం వెర్రి భ్రమ. అది అసంభవం," అని కూడా గఫర్‌ఖాన్‌గారు కొంత ఉద్రేకంతో హెచ్చరిక చేశారు.

బ్రిటిషు ప్రభుత్వ ప్రకటన ఫలితంగా ఏర్పడిన ప్రస్తుత రాజకీయ పరిస్థితులను గురించి సరిహద్దు గాంధి ఇలా అన్నాడు.

"బ్రిటిషు ప్రభుత్వ ప్రకటనపై ఇప్పుడేమీ చెప్పదలచుకోలేదు. రేపు జూన్ 11 వ తేదీన ఖుదాయ్ ఖిద్మత్‌గార్ల సమావేశం జరగబోతున్నది. అన్ని విషయాలనూ ఆ సమావేశంలో జాగ్రతగా పరిశీలించి భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ధారణ చేస్తాము."

సరిహద్దు రాష్ట్రంపై "ఇతరుల" ఆధ్వర్యమేదీ వుండబోదనడంలో ఇతరులంటే ఎవరో నిర్వచిస్తారా అని విలేఖరులు ప్రశ్నించగా గఫర్‌ఖాన్‌గారు ఇలా బదులు చెప్పారు. పఠానులుకాని మిగతా వారందరూ ఇతరులేనని నా అభిప్రాయం. మన స్వాతంత్ర్యాన్ని మనం ఇతరులవశం చేసి నీళ్లవదులుకోవడంలేదు. పఠానులు నివసిస్తున్న ప్రాంతంలో పఠానులదే ఆధ్వర్యమై వుండితీరాలి.

సరిహద్దు రాష్ట్రంలో ఉద్యమాన్ని విరమించవలసిందని లీగ్ అధ్యక్షుడు జిన్నా తన అనుచరులకు విజ్ఞప్తి చేశాడు కదా, ఆ విజ్ఞప్తి ఫలితంగా పరిస్థితి శాంతిస్తుందనే నమ్మకం మీకున్నదా అని మరొక ప్రశ్న వేయగా ఖాన్ అబ్దుల్ గఫర్‌ఖాన్‌గారు ఇలా తెలియజేశారు.

"నేను వాస్తవిక వాదిని. స్పష్టంగా కనిపిస్తున్న విషయాలను బట్టే, నిర్ణయానికి వస్తాను. జిన్నా క్రితంసారి చేసిన విజ్ఞప్తి ఫలితం ఏమిటో అందరికీ తెలుసు, ..."

(8 వ పేజీ చూడుడు)

పరిహద్దు రాష్ట్రంలో ముస్లిం లీగుసభ్యుల అక్రమచర్యలను పత్రికాప్రతినిధుల సమావేశంలో ఖండిస్తున్న రాష్ట్రరెవెన్యూశాఖామంత్రి కాజీ అట్టా ఉల్లా.

దక్షిణాఫ్రికాలో శ్వేతజాతివారు తమవిధానాన్ని మార్చుకోవాలి'

లేకపోతే ప్రమాదం తప్పదని అమెరికా విదేశవ్యవహారనిపుణుని హెచ్చరిక

వాషింగ్టన్, జూన్ 8: "బాగా పాదుకుని పోయిన జాతివిద్వేషాలమూలంగా దక్షిణాఫ్రికా ప్రేలటానికి సిద్ధంగావున్న మందుగని మాదిరిగావున్నది." అని అమెరికన్ విదేశాంగవిధానమండలి (ఫారిన్ పాలిసీ ఎసోసియేషన్) నివేదికలో బ్రిటిషు కామన్‌వెల్తువ్యవహారాల ప్రవీణుడు మెక్ లీలాన్ వ్రాస్తున్నాడు.

"శ్వేతజాతీయుల రాజకీయ, ఆర్థికవిధానాలకు ఆఫ్రికన్లు తమ తీవ్ర అసమ్మతిని తెలియచేస్తున్నారు. జాతివిద్వేషాన్ని మాపుమాపటానికి పూర్తిగా భిన్నమైన మార్గాన్ని అనుసరించాలని తెల్లవారిలో ప్రముఖ రాజకీయవేత్తలకూ, పారిశ్రామిక ప్రముఖులకూ తెలియకపోవటం చాలా ఆశ్చర్యంగావున్నది. తెల్లజాతి ఆర్థికభద్రత అనేది ఆఫ్రికనుల మీదనే ఆధారపడివుండటంవల్ల ప్రస్తుత పరిస్థితులు తెల్లవారికి అనుకూలంగావున్నప్పటికీ, దక్షిణాఫ్రికా భవిష్యత్తు అన్నిజాతులమధ్యనూ సామరస్యం ఏర్పడటంమీదనే ఆధారపడివుంటుంది."

బంగారుగనులేగాక, మిగిలినదక్షిణాఫ్రికా పరిశ్రమల్లోకికూడా అమెరికన్ పెట్టుబడిదారులు ప్రవేశిస్తున్నారని నివేదిక తెలియచేస్తున్నది.

ప్రపంచక్షామానికి అమెరికా కారణం

రష్యన్ పత్రిక నిశిత విమర్శ

మాస్కో, జూన్ 8: "ప్రపంచంలో నిలానికి ఆహారకొరతనుకోవడం లేదు. ఆహారపదార్థాల వ్యాపారాన్ని సంపూర్ణంగా తమచేతుల్లోకి తెచ్చుకోవాలనుకునే అమెరికన్ ధనికవాదులు అనుసరిస్తున్న స్వార్థభూయిష్టమైన ఆర్థిక రాజకీయ విధానాల వల్లనే ప్రస్తుత క్షామం సంభవించింది, అని ప్రఖ్యాత రష్యన్ పత్రిక 'న్యూటైమ్సు' వ్రాసింది.

ప్రపంచ ఆహారస్థితిని గురించిన లెక్కల తెలియజేస్తూ, 1946 సం॥ 30 కోట్ల టన్నుల గోధుమలు కావలసివుంటే 20 కోట్ల టన్నులే ఎగుమతిచేయబడ్డవని, ఈసంవత్సరంలో పరిస్థితులు మారినప్పటికీ గత సంవత్సరపు లెక్కలనే గణిస్తున్నారని ఆపత్రిక తెలియజేస్తున్నది. ఇటువంటి అసత్య ప్రచారాన్ని కొన్ని వ్యాపారసంస్థలు, అధికారసంస్థలు చేస్తున్నవి. ఆహారానికి కేవలం ఆర్థిక విలువనేగాకుండా, రాజకీయవిలువ సాపాదించి అమెరికన్ సామ్రాజ్యవాదం ఆహారాన్నొక పెద్ద ఆయుధంగా ఉపయోగించుకుంటున్నది. కాబట్టి ఆహారసరఫరాను ఎంత తక్కువచేస్తే రాజకీయంగా అంత ఒత్తిడితీసుకుని రావచ్చును. అదనపు ధాన్యాల నీవిధంగా విపరీతధరలకు అమ్ముటముచేదాన్ని ఆహారపహాయమని పెద్ద గౌరవ సూచకమైన పేరుతో వ్యవహరిస్తున్నారు అని ఆపత్రిక వ్యాఖ్యానించింది.

"స్వదేశసంస్థానాలన్నీ వెంటనే ప్రజాపరిషత్తులో చేరాలి"

భవిష్యద్రాజ్యాంగరచనలో పాల్గొనవలెనని జయపూర్, బికనీర్ దివాన్ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 8: స్వదేశ సంస్థానాలన్నీ వెంటనే ప్రజాపరిషత్తులో చేరి భారతదేశ భవిష్యద్రాజ్యాంగ నిర్మాణంలో నిమగ్నులై యున్నవారితో సహకరించాలని జయపూర్ సంస్థాన ప్రధాని సర్ వి. టి. కృష్ణమాచారి, బికనీర్ సంస్థాన ప్రధాని, సర్దార్ పణిక్కర్ గార్లు నేడొకసంయుక్తవిజ్ఞప్తిచేశారు.

"రాజప్రతినిధి జూన్ 3 వ తేదీన చేసిన ప్రకటనవల్ల ప్రజాపరిషత్తులో సంస్థానాలు పాల్గొనటం అత్యవసరమైంది. ఆగస్టు 15 వ తేదీతో బ్రిటిష్ సార్వభౌమునికి, స్వదేశ సంస్థానాలకు గల ప్రత్యేక సంబంధం అంతరించిపోగలదు. ఆపైని భారతదేశంలో అచలులోనికి రాబోయే అధినివేశ రాజ్యంలేక రాజ్యాల ప్రతినిధులతో యథేచ్ఛగా ఒడంబడికలను చేసుకుని, సంస్థానాలు తమ హక్కులను రక్షించుకోవాలి. అంతేకాక, భారతదేశాల కేంద్రప్రభుత్వాలలో సంస్థానాలకు గౌరవప్రదమైన స్థానం లభించేటట్లు చేసి భవిష్యత్తులో కూడా వాటి హక్కులను రక్షించుకోటానికి వీలుగా నుండేటట్లు ఈనాడే మనం చేయాలి.

"భారత నాయకులు సంస్థానాలపట్ల సుహృద్భావంతో ప్రవర్తిస్తున్నారనేగాక, ఇప్పటివరకు ఒక కేంద్ర ప్రభుత్వ ఆధిపత్యాన పర్యవేక్షణ క్రింద పని చేస్తున్న బ్రిటిష్ఇండియా, స్వదేశ సంస్థానాలు ఇప్పుడు శాసన రీత్యా కూడా సంబంధాలు నెలకొల్పుకొనే సందర్భంలో ఉత్పన్న మయ్యే సమస్యలను ధర్మంగానూ, న్యాయంగానూ పరిష్కరిస్తానికి ఆతురత పడుతున్నారని, రాజ్యాంగ పరిషత్తులో మా అనుభవాలవల్ల స్పష్టం నిశ్చయంగా చెప్పగలము.

సంస్థాన ప్రతినిధులు లేనిదే, వారి అంగీకారం లేనిదే, సంస్థానాలకు సంబంధించిన ఎట్టి నిర్ణయములు జరగవని మేము చెప్ప నక్కరలేదు. కాబట్టి సంస్థానాలన్నీ కూడా, వీలైనంత త్వరలో, ప్రజాపరిషత్తులో పాల్గొని, భవిష్యద్భారత రాజ్యాంగ చట్ట నిర్మాణాలలో నిమగ్నులైన వారికి తోడ్పడి, సహకరించాలని మేము విజ్ఞప్తి చేస్తున్నాము.

జయపూర్ దివాన్ సర్ వి. టి. కృష్ణమాచారిగారు

పంజాబునంతా హిందూస్థాన్‌లో కలపడానికి గట్టి ప్రయత్నం

శాసనసభ్యులకు దివాన్ చమన్‌లాల్‌గారి ద్వారా కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశం?

లాహోరు, జూన్ 8: 'పంజాబు అంతా ఏకఖండంగా ఏ రాజ్యాంగ పరిషత్తులో చేరాలి అనే సమస్య వచ్చినప్పుడు, కాంగ్రెసు అసెంబ్లీ పార్టీ తమకు మెజారిటీ వచ్చేందుకు గట్టిగా ప్రయత్నించాలని' కాంగ్రెసు అసెంబ్లీపార్టీకి దివాన్ చమన్‌లాల్ ద్వారా కాంగ్రెసు హైకమాండు ఆదేశం పంపినట్లు తెలుస్తున్నది. పంజాబు ఐక్యతను కాపాడే నిమిత్తం పంజాబ్ హిందూస్థాన్‌లో చేరాలని తన సహచరులతోపాటు వోటు చేయవలసిందని మాజీ యూనియనిస్టు ప్రధాని తివానాసద్దకు రాయబారం పంపటానికి ఒక అత్యవసర సమావేశంలో వీరునిర్ణయించుకున్నారు.

శాసనసభ్యుల చర్చ

లాహోరు, జూన్ 8: పంజాబు శాసనసభకు చెందిన కాంగ్రెస్ సభ్యులు భీమ్‌సేన్ సచార్ గారి నివాసంలో (వీరు పార్టీ నాయకులు) ఈ ఉదయం సమావేశమైనారు. సర్దార్ స్వర్ణసింగ్ (సంఘీపార్టీ నాయకుడు) చౌదరీ లాహిరీసింగ్, డా॥ గోపీచంద్ భార్గవ సేఠ్ సుదర్శన్, లాలా కేదారనాథ్ సెహగాల్, సర్దార్ కపూర్ సింగ్, (డిప్యూటీ స్పీకర్) లాలా భగవాన్‌దాస్, పిర్థ్విసింగ్ ఆజాద్ (హరిజన్) గారలు హాజరైనారు. పంజాబు రాష్ట్రం ప్రస్తుతం ఎదుర్కొంటున్న రాజ్యాంగ సమస్యను చర్చించారు. ఈ ఉదయమే ఢిల్లీనుంచి ఇక్కడికి వచ్చిన దివాన్ చమన్‌లాల్ గారుకూడా సభకు హాజరైనారు. కాంగ్రెస్ హైకమాండ్ సభ్యులకు చమన్‌లాల్ గారిద్వారా కొన్ని ఆదేశాలను పంపినట్లు తెలుస్తున్నది.

పంజాబులో విభజన సంఘ స్థాపనకు నిర్ణయం

లాహోరు, జూన్ 8: భీమ్‌సేన్ సచార్ గారి ఇంట కాంగ్రెస్ ప్రముఖుల సమావేశమై హిందూ, సిక్కు ప్రముఖుల సభ్యత్వంతో ఒక విభజనసంఘాన్ని, 12 ఉపసంఘాలను నియమించటానికి నిశ్చయించారు. ఈ సంఘాలు ముమ్ముందు ఏర్పడే సరిహద్దు నిర్ణయసంఘానికి వివిధాంశాలనూ సేకరించి సహాయపడతారు. విభక్త భారతదేశంలో విభక్త పంజాబు, ఐక్యభారతదేశంలో ఐక్యపంజాబు వుండవలెనన్నది వీరి ఏకగ్రీవాభిప్రాయం.

[పంజాబ్ లీగ్‌నాయకుల ప్రకటనలు 4 వ పేజీలో.]

అస్సాం లీగు ఉద్యమం

జూన్ 10 నుంచీ విరమణ

గౌహతి, జూన్, 8: జూన్, 10 వ తేదీనుండీ రాష్ట్రంలో లీగు ఉద్యమాన్ని విరమించబోతున్నట్లుగా అస్సాం ముస్లిం లీగు అధ్యక్షుడు నూరుల్‌హక్ అసోసియేటెడ్ ప్రెస్‌వారికి తెలియజేశాడు. అంత్యనిర్ణయం నైలమధ్యలో షిల్లాంగులో జరగబోతున్న రాష్ట్ర లీగు కార్యవర్గం చేస్తుంది సిల్హెట్‌లో 'రిఫరెండం' ఏర్పరచినదాని ననుసరించి ఈ నిర్ణయం చేయబడుతుంది.

అస్సాంను తూర్పు పాకిస్తాన్‌లో కలపవలసినదని అనేక టెలిగ్రాములు వైస్రాయికి, గవర్నరుకు, జిన్నాకు సిగ్నల చేత ఇవ్వబడినవి.

డిటెయిన్ చేయబడ్డ పదమూడు లీగు సభ్యులను ఢిల్లీ సమావేశంలో పాల్గొనే నిమిత్తం అస్సాం ప్రభుత్వం పెరోల్ మీద విడుదలచేసింది.

దేశవిభజనకు ఫార్వర్డుబ్లాక్ ప్రాతికూల్యం

బొంబాయి, జూన్, 8: "దేశవిభజనకు తలఒగ్గి, కాంగ్రెసు ముస్లింలీగులు ఆమోదించిన బ్రిటిషు సామ్రాజ్యవాదుల పథకాన్ని బొంబాయిరాష్ట్ర ఫార్వర్డుబ్లాక్ కార్యవర్గం నిశితంగా ఖండించింది. కార్యవర్గం తన అత్యవసర సమావేశంలో బ్రిటిషు పథకంపట్ల యీ అభిప్రాయాన్ని వెల్లడించింది.

"సమైక్య సోషలిస్టు భారత సంస్థాపనే ఫార్వర్డుబ్లాక్ ఆశయం. ఈ ఆశయాన్ని రాష్ట్ర ఫార్వర్డుబ్లాక్ కార్యవర్గం పునరుద్ఘాటిస్తోంది.

కాంగ్రెసు, ముస్లింలీగు నాయకులు, నిరంకుశ సంస్థానాధిపతులు విప్లవవ్యతిరేక మార్గాన్ననుసరించడం చూచి ఈ కార్యవర్గం తీవ్రతావేదన వెలిబుచ్చుతోంది. ఈ వక్రమార్గం ఫలితంగా భారతజాతి భవిష్యత్తు విషమ ఫలితాలకు గురికావలసి వస్తుందని, ప్రజాబాహుళ్యానికి యీ కార్యవర్గం హెచ్చరిక చేస్తోంది" అని ఈ కార్యవర్గం ఆమోదించిన తీర్మానంలో ఉన్నది.

'ప్రస్తుతం వేరుచేయబడిన ప్రాంతాలు తిరిగి యూనియన్లో చేరితేనే శాంతి'

బ్రిటిష్‌ప్రభుత్వ కొత్త పథకంపై అఖిలభారత హిందూమహాసభ కౌన్సిల్ తీర్మానం

ఢిల్లీ, జూన్ 8: జూన్ 3 తేదీ బ్రిటిషుప్రభుత్వ ప్రకటనమునువిచారించుటకు సమావేశ పరుపబడిన అ. భా. హిందూ మహాసభ కార్యవర్గమువారు నేడు దేశవిభజనమునకు తమ ప్రాతికూల్యమును పునరుద్ఘాటించిరి.

దేశ ఐక్యతకు కట్టుబడి యుండినట్టియు, దేశవిభజనము ప్రతిఘటించెదమనియు హిందూ వోటర్లకు వాగ్దానము గావించిన కాంగ్రెసు దేశవిభజనమును అంగీకరించి దేశమునకు ద్రోహముచేసిన-దను సభవారు సంతాపమును వెలిబుచ్చుచు, కాం

(3 వ పేజీ చూడుడు)

'బ్రిటిషుపథకాన్ని అంగీకరించడం స్వాతంత్ర్యానికి తిలోదకమివ్వడమే'

శరత్ చంద్ర బోస్ గారి ప్రకటన

కలకత్తా, జూన్, 9: బ్రిటిషు ప్రభుత్వపు జూన్ 3 తేదీ పథకాన్ని అంగీకరించటం స్వాతంత్ర్యానికి తిలోదకమివ్వటమే నని శ్రీ శరచ్చంద్రబోసు ఇవాళ ఒక ఇంటర్వ్యూలో అన్నాడు.

"ఈ పథకం ఫలితంగా ముస్లిం మెజారిటీ రాష్ట్రాలలో కల్లోలం మరింత హెచ్చిపోతుంది. ఇప్పటికైనా కాంగ్రెస్ ముస్లిం లీగ్ నాయకులు తమ తప్పును గుర్తించి సవరించుకోవాలి. భాషా ప్రయుక్త రాష్ట్రాలను, సంయుక్త నియోజక వర్గాలను ఏర్పరచి, రాష్ట్రాలకు ఇతోధిక స్వాతంత్ర్యం ఇవ్వాలి," అని శరచ్చంద్రబోస్ అన్నాడు.

"విభజించి పాలించటమే బ్రిటిషు రాజనీతి. ఈ విధానంలోనే వారు ఒకటిన్నర శతాబ్దం పాలించారు. చివరకు స్వాతంత్ర్యం ఇస్తామన్న ఈనాడుకూడా అదే నీతిని అవలంబిస్తున్నారు. రెండు స్వతంత్ర రాజ్యాలు ఏర్పడుతాయంటున్నారు. అవి పేరుకుమాత్రం స్వతంత్ర రాజ్యాలు. బ్రిటిషు ప్రభుత్వ సహాయం పొందడం కోసం వాటిలో వాటికే పోటీ పడుతుంది. కాంగ్రెస్ అగ్రనాయకులు అప్పుడే చర్చిల్‌వలె పరస్పరం సహకరించుకొనే...

(3 వ పేజీ చూడుడు)

గంటల పంచాంగం

సర్వజిత్ సం॥ జ్యేష్ఠ బ షష్ఠి 1947 సం॥జూన్ 10 మంగళవారం

షష్ఠి ఘ 2 32 శని ప 12 48 వర్జ్యం రా 8-39 ల 10 24 కు.

బు నక్షత్రము జూన్ 11 బుధవారం

పుష్యమి ప 3 59 శత ప 2-55 వర్జ్యం రా 9 42 ల 11 23 కు



ఆంధ్రపత్రిక

సర్వజిత్ సం॥ జ్యేష్ఠ బ॥ షష్ఠి మంగళవారము

హిందూమహాసభ తీర్మానం

ఐక్యభారత దేశమునకే కట్టుబడి ఉండెదమని, దేశవిభజనను ప్రతిఘటించెదమని హిందూ వోటరులకు వాగ్దానము చేసి, ఇప్పుడు బ్రిటిష్ ప్రభుత్వ జూన్ 3 వ తేదీ దేశవిభజన పథకమును అంగీకరించి కాంగ్రెసువారు హిందూ వోటరులకు ద్రోహము చేసిరని అఖిలభారత హిందూమహాసభ వారు మొన్న ఢిల్లీలో సమావేశమై తీర్మానించిరి. ఆంధ్రరాష్ట్ర రాజకీయములందు ఆంధ్రమహాసభ ఎట్టివిధానమును అనుసరించుచున్నదో, భారత దేశ రాజకీయములో హిందూమహాసభ దాదాపు అట్టివిధానమునే అనుసరించుచున్నదని చెప్పవచ్చును. రాజకీయ రంగమున వీటిస్థానము కూడ ఇంచుమించు ఒకేవిధముగ నున్నది. ప్రజలలో వీరికల ప్రాపకము ముఖర్జీగారు తెలియజేసినట్లు, క్రిందటి ఎన్నికలలో వెల్లడియైనది. 1936-37 ఎన్నికలలో, సాంఘిక పరిష్కారము విషయమై కాంగ్రెస్‌నుండి విడిపోయిన కొందరు కాంగ్రెసు హిందువులు జాతీయపక్షమును స్థాపించి, కాంగ్రెసు అభ్యర్థులనెదిరించిరి. ఆనాడు వారు సాధించిన విజయము అంత గణనీయమైనది కాదు. మొన్నటి ఎన్నికలలో హిందూమహాసభవారు అమాత్రపు విజయమునైన సాధింపలేకపోయిరి. కాంగ్రెస్ అభ్యర్థుల నెదిరించిన హిందూమహాసభ అభ్యర్థులెందరో ధరావత్తుల మొత్తమును కూడ కోల్పోయిరి. కనుకనే ముఖర్జీగారు "హిందూమహాసభ తమకు ప్రాతినిధ్యము వహింపదని క్రిందటి ఎన్నికలలో హిందూ వోటరులు నిస్సందేహముగ ప్రకటించియుండిరి." అని చెప్పవలసి వచ్చెను.

అఖిలభారత హిందూమహాసభ మాజీ అధ్యక్షుడు ప్రదర్శించిన ఈ వాస్తవిక పరిజ్ఞానము హిందూమహాసభవారు చేసిన తీర్మానమున ఎక్కడను గోచరించుటలేదు. జూన్ 3 వ తేదీ పథకమును అంగీకరించినందుకు హిందూమహాసభ కౌన్సిల్ వారు కాంగ్రెస్‌ను నిందించిరే గాని, వారైనను ఈ దేశవిభజన పథకమును తిరస్కరించుటలేదు. ప్రతిఘటింప తీర్మానింపలేదు. "ఈపథకమును తిరస్కరించిన అనంతరము చేయ గలిగినదేమి? అజ్ఞాతవాసము ననుభవించుటకు మనము సిద్ధముగ నున్నామా?" అని డాక్టర్ ముఖర్జీగా రడిగిన ప్రశ్నలకు హిందూమహాసభ కౌన్సిల్ వారు సరియైన సమాధానములను సాధింపలేకపోయి ఉండవచ్చును. ఆ కారణమునననే వారు గోపీనాథ్ కుంజ్రూగా రన్నట్లు "హిందువులకు సరియైన దారి చూపలేకపోయి ఉండవచ్చును."

బ్రిటిషు ప్రభుత్వ క్రొత్తపథకమున హిందువులకు జరిగిన అన్యాయములు పేర్కొని, అస్సాంలోని సిల్హెట్ జిల్లాలో మాదిరే తూర్పు బెంగాల్‌లోని చిటగాంగు పర్వత ప్రాంతాలలోనూ, సింధురాష్ట్రము లోని హిందూ ప్రాంతములలోను రిఫరెండం జరుపవలెనని, బెంగాల్ రాష్ట్రమున వెంటనే సె. 93 పరిపాలనను అమలుచేసి రెండు ప్రాంతీయమంత్రివర్గముల నేర్పాటు చేయవలెనని హిందూమహాసభ కౌన్సిల్ తీర్మానము సూచించుచున్నది. ముస్లింరాష్ట్రములలో హిందువులకెట్టి అన్యాయము జరిగినను, అట్టి అన్యాయము భారత యూనియన్‌కే జరిగినట్లు భావించి తగినచర్య తీసుకోవడ మగునని ఇప్పుడే స్పష్టము చేయవలెనని కూడ ఈ తీర్మానము కోరినది. ఈ తీర్మానతత్వమును, కౌన్సిల్ సమావేశమున వివిధ నాయకుల ప్రసంగముల ధోరణిని పరిశీలించిన హిందూమహాసభ వారు ఒకసనాతన హిందూ రాజ్యమును స్థాపింప సంకల్పించినట్లు స్పష్టమగుచున్నది. కాంగ్రెస్‌వారు మాత్రము ఈ హిందుస్థాన్‌ను ఆసన్న ప్రాయముగు రాజ్యముగ పర్చరచి, బ్రిటిష్ ప్రభుత్వ పథకము ఫలితముగ భారత దేశమునుండి విడిపోయిన ప్రాంతములు కూడ తిరిగి భారతయూనియన్‌లో చేరునట్లు ప్రయత్నింపవలెచిరి. హిందూమహాసభ వారు తమ ప్రసంగములవలన తమ తీర్మానములవలన అట్టి ఐక్యభారత రాజ్యస్థాపనకు ప్రతిబంధకములను కలిగించినవారగుదురు.

బ్రిటిష్ ప్రభుత్వ పథకమును కాంగ్రెస్ హర్షింపలేదు; ఆమోదింపలేదు. పరిస్థితులబట్టి అంగీకరింపవలసి వచ్చినది. పండిట్ జవహర్లాల్ నెహ్రూ జూన్ 3 వ తేదీ రాత్రి తన బ్రాడ్‌కాస్ట్ ప్రసంగమున ఈ విషయమునే వెల్లడించెను. 1942 వ సంవత్సరములో సర్ స్టాఫర్డ్ క్రిప్స్ తెచ్చిన ప్రతిపాదనల అంగీకరించిన కాంగ్రెస్ నేడు అదే సిద్ధాంతసూత్రములపై ఆధారపడి తయారైన పథకమును నిరాకరింపజాలదు. దేశవిభజనసూత్రమును కాంగ్రెస్ అప్పుడే అంగీకరించెను. రెండు సంవత్సరముల క్రితము గాంధీజీ జిన్నాగారికి చేసిన సూచనలు ఇంచుమించుగ ఇప్పటి బ్రిటిష్ పథకమును పోలియున్నవి. హిందూమహాసభవారికి కాంగ్రెస్ విధానము అకస్మాత్తుగ జూన్ 3 వ తేదీన తెలియలేదు. 1942 నుండి వీరు దేశవిభజన పథకముల ప్రతిఘటించుటకు ఏమి చేసిరి? డాక్టర్ ముఖర్జీగారు తెలిపినట్లు "గతమును విచారించక, చేయిజారిపోయిన వాటికై విలపించక, ఇంకను మిగిలినవాటి విషయమై శ్రద్ధ వహించుట మంచిది."

బ్రిటిషు ప్రభుత్వపథకము భారతసమస్యను గాని, సాంఘిక సమస్యనుగాని పరిష్కరింపదు. వివిధముగ విమర్శించినను అల్పసంఖ్యాక సమస్య పరిష్కారము గాదని బ్రిటిషు అమాత్య రాయబారవర్గమే అంగీకరించెను. గనుక అయిదారు మాసములుగ దారుణసంక్షోభమునకు రంగస్థలములైన ప్రాంతములు, ఈ పథకము వల్ల, సురక్షితము కాలేదు. ముస్లింలు అధికసంఖ్యాకులుగ నున్న ప్రాంతములందలి హిందువులకు రక్షణ ఏర్పడలేదు. ముస్లింలు తమ లక్ష్యమును సాధించుకొనిరి గనుక, ఇకమీదట అట్టి మతకల్లోలములకు అస్కారము ఉండదని భావింపవచ్చును. కాని ముస్లింల లక్ష్యము ఏమో తెలియదు. తమ ఆశయము పూర్తిగ సిద్ధింపలేదనియే లీగు నాయకులు ప్రకటించుచుండిరి. ఇంకమీదట హిందుస్థాన్‌లో మతకల్లోలముల ప్రజ్వలింపచేయవచ్చును. ఇప్పుడు దేశవిభజన "జాతిమార్పిడుల" ననుసరించి జరిగినట్లు బ్రిటిష్ ప్రభుత్వ పథకము సూచించినది. హిందుస్థాన్‌లో నున్న ముస్లింలు తాము ప్రత్యేక జాతియని చెప్పుకొనవచ్చును. మత కల్లోలము ప్రజ్వరిల్లిన పాకిస్థాన్ ప్రభుత్వము భారత ప్రభుత్వము దక్షిణాఫ్రికాలోని భారతీయుల విషయమై ఫిర్యాదు చేసినట్లు, ఐక్యరాజ్య సమితికి ఫిర్యాదు చేయవచ్చును. ఈ విధముగ హిందుస్థాన్ ప్రభుత్వమునకు క్రొత్త సమస్యలను కల్పింపవచ్చును. హిందూ ప్రాంతములందలి ముస్లింలు పాకిస్థాన్‌కు కోట మందలి వైరశక్తులు ఇకమీద గాని స్పష్టముగాదు. కాని వీరు సంయుక్త రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సూచించినట్లు హిందుస్థాన్ పౌరులమని భావించినయెడల కొనసాగింపరేమోనని భయమునకు లేకున్న పౌరస్వత్వము కోల్పోరని చెప్పవచ్చును." లీగ్ నాయకులలో ఇట్టి పకిన రక్షణ కలిగెదని ఆశించుట కెట్టి ఆధారములు లేవు. ముస్లిం లీగ్ అధ్యక్షుడు జిన్నాగారు జూన్ 3 వ తేదీ చేసిన ప్రసంగములో హిందుస్థాన్‌లోని ముస్లింల గురించి ఏమియు చెప్పలేదు. సరిహద్దు రాష్ట్రమును పాకిస్థాన్‌లో చేర్చుకొనుట ఎట్లన్నదే ప్రస్తుతము జిన్నాగారికి ప్రధానమైన విషయము. వారందునుగురించియే తీవ్రముగ నాలోచించు చుండిరి. రేడియోద్వారా శాంతిభద్రతల కాపాడవలసినదని ముస్లింలకు విజ్ఞప్తి చేయుటకు వారికి లభించిన ఒక్క అవకాశమును ఇందుకే వినియోగించుకొనిరి.

హిందూమహాసభ, ముస్లిం లీగు, ఈ రెండుమత సంస్థలు ప్రతిఘోరణిలో, విధానమును మార్చుకొనక పోయిన హిందుస్థాన్, పాకిస్థాన్ సామరస్యము అసాధ్యమగుటేగాక, హిందుస్థాన్‌లోగాని, పాకిస్థాన్‌లోగాని సుస్థిరశాంతి ఏర్పడుటకు అవకాశము ఉండదు.


జపాన్ సామ్రాజ్యం తిరిగి తలయెత్తుతుందా?

చైనావారి భయం

నాన్‌కింగ్, జూన్ 9: మిత్రరాజ్యాలకుండి ర్యూక్యూదీవులపై సముష్టి నిర్వహణాధికారాన్ని, ఫార్మోసా ... జపానుకుంది ... ఒకప్పటి జపాను సామ్రాజ్యం ... చైనావారు భయపడుతున్నారు.

ప్రభుత్వేతర రాజకీయవేత్త వి. టి. వాంగ్ ఇలాఅన్నారు: "జపాను ... ఫార్మోసా, ర్యూక్యూదీవులు ప్రాచీనకాలం నుంచీ చైనాకు చెందినవి."

సాంపుకోని గ్రామంలో సంపన్న కార్యాలయం, 150 సంవత్సరాలపాటు జరిగిన ..., 8 ఏళ్ల స్వాతంత్ర్య ... చైనా అధికారాన్ని ... ప్రభుత్వానికి తమ అభిమానం తెలియజేసింది.



యూనియన్ రాజ్యాంగ ఉపసంఘసభ్యులు, రాష్ట్రరాజ్యాంగ ఉపసంఘసభ్యులు ఇటీవల ఢిల్లీలో సంయుక్త సమావేశం జరిపి ప్రధాననిర్ణయాలు చేసినప్పుడు తీసినచిత్రం.

"ఐక్యతకొరకు ఆత్మగౌరవాన్ని న్యాయాన్ని విక్రయించడం నాకు సమ్మతం కాదు"

బెంగాల్ ఐక్యతకనుకూలంగా వోటు సంపాదించడానికి లంచాలు పోయడం ప్రారంభమైనదా?

లక్ష్యం ఎంత పవిత్రమైనా దానిని సాధించే విధానం కూడా సవ్యంగా ఉండాలని గాంధిజీ

న్యూఢిల్లీ, జూన్ 9: గాంధీమహాత్ముడు నేటి ప్రార్థనానంతరోపన్యాసంలో, సమైక్య సర్వస్వతంత్ర బెంగాలు రాష్ట్ర స్థాపనకై ఇటీవల జరుగుతూ ఉన్న ప్రయత్నాలనుగురించి ప్రస్తావిస్తూ, తాను బహిరంగంగా మనస్ఫూర్తిగా ఆమోదించజాలని ఏ విషయాన్నీ ప్రత్యక్షంగా ... ఒడిగట్టజాలనని అన్నారు.

"మనం వాంఛించే లక్ష్యం ఎంత పవిత్రమైనది అయినప్పటికీ దానిని సాధించడానికి క్షుద్రమైన ఉపాయాలు అవలంబించరాదు ... లక్ష్యమే. కాని గాంధీజీ ... సాధనాలు ... అవుతుంది."

గుర్గాంవ్ ప్రజలు తమలోతాము కలహించుకోడం విరమించాలని గాంధిజీ విజ్ఞప్తి చేశారు. గాంధీజీ ప్రార్థన ప్రారంభమయ్యే ముందు ... ప్రశాంతి ఏర్పడింది. అంతట గాంధిజీ ఇలా ఉపన్యాసానికి ఉపక్రమించారు:— మీరు మిమ్మల్ని ... అంతర్యామిని ... సంపూర్ణమైన విశ్వాసాన్ని అభ్యసించాలి; అంతరంగం నిష్కపటమైన శాంతిని సెలకొల్పాలి. ... ఈ కష్టాలనుంచి కడతేరుతారు."

గాంధిజీ ఆచార్య కృపలానీగారి పత్రిక ... కంపెనీగారు ... గాంధిజీ ... గుర్గాంవ్‌లో జరుగుతున్న కలహాల విషయం ఎత్తుకొని గాంధిజీ ఇలా అన్నారు:— జాట్లు, అహీర్లు, మియోలు ... కాని పెద్దవైన గృహసామానులు ... కాంగ్రెసుకూ ... మధ్య తీవ్రమైన వైషమ్యం ... కలహాలకారణం ... నాయకత్వం వహించాలని కోరిక నా...

... కన్నులారా లేదు. నేను ఒకటేరీ ఆలా మహాత్మ... ఎందుచేత ... నా మతంకొరకు ... ప్రాంతం ... ప్రజలే నిర్ణయం చేయాలి. ఆయావిషయంలో నా ఈ విజ్ఞప్తినే సుద్దత్తత్తి తీర్పుగా ఎంచి శిరసా వహించాలి."

ఐక్య స్వతంత్ర బెంగాలు స్థాపనకై ఇటీవల కొన్ని మాసాలనుంచీ జరుగుతున్న ప్రయత్నాలనుగురించి ప్రస్తావిస్తూ గాంధిజీ ఇలా అన్నారు: ఇది ఏదో దురుద్దేశ్యంతో వేసిన ఎత్తుఅని కేవలం ఒక పన్నాగమని నాతో కొందరు అన్నారు. బెంగాలీ హిందువులు విసిగి వేసారిపోయినారు, ... బెంగాలునుంచి వచ్చిన బెంగాల్ని ఐక్యంగా ఉంచాలనే ... బెంగాలురాష్ట్ర ముస్లిం లీగు ... బెంగాలును ప్రత్యేకంగా ఉంచాలన్న ప్లానును తిరస్కరించింది. అయినా ... వాదులాడుతున్నారని, నేను దీనికి ... చెప్పలేదని ... వక్రమైన వ్యవహారాన్ని నేను ఆమోదించజాలనని విస్పష్టం చేయదలచుకున్నాను.

ఐక్యబెంగాలుకు అనుకూలంగా వోట్లు సంపాదించడంకోసం అప్పుడే లంచాలు కూడా పోయడం ప్రారంభమైందని, తెలియవచ్చింది. ... ఐక్యతకోసం ఆత్మగౌరవాన్ని న్యాయాన్ని విక్రయించడంనాకు సమ్మతంకాదు. శరత్‌బాబును ... శరత్‌బాబు నాస్నేహితుడు. నేను ఆయనతో ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతూ ఉంటాను, కాని నేను బహిరంగంగాను ప్రైవేటుగాను ఆమోదించజాలని ఏ చర్యనూ ... ఒడిగట్టజాలను. సర్వకాల సర్వావస్థలయందు ఇదే నానియమం. లక్ష్యం ఎంత పవిత్రమైనప్పటికీ దానిని సాధించడానికి అవలంబించే విధానం కూడా సవ్యంగా ఉండాలని నా అభిప్రాయం."

గన్నవరంలో అత్యాచారాలుచేసిన మలబార్ పోలీసులకు కఠినశిక్ష

[ఆంధ్రపత్రిక విలేఖరి]

బెజవాడ, జూన్, 8: గత సంవత్సరం జూన్ 6 తే సాయంత్రం గన్నవరం పేటపై అత్యాచారాలు జరిపి, దెబ్బలకొట్టి ఆస్తినష్టంచేసిన 21 మంది మలబారు పోలీసులకు 6 నెలల కఠిన శిక్ష విధిస్తూ, నూజివీడు సబ్-డివిజనల్ మేజస్ట్రేటు నాగోజీ రావుగారు నిన్న తీర్పుచెప్పారు.

ఆవిషాద సంఘటన జరగటానికి కొద్ది దినాలక్రితమే, ఉత్తర సర్కారులలోని అత్యవసర పరిస్థితులను బట్టి కొందరు మలబారు పోలీసులను గన్నవరంలో మకాం చేయించారు. బెజవాడనుండి బస్సులో వచ్చినవీరు, ఆకారణంగా ... ఒక పూల్ ప్రతిదీ పట్టుకుని పౌరులను ... చేశారు. ... 20 మందికి పైగా దెబ్బలు తగిలినవి. ఒక ముసలి ... కన్ను పోయినది. టెలిఫోన్‌పై ఈ వార్త విని బెజవాడ పోలీసు డిప్యుటీ సూపరింటెండెంటు వచ్చారు. వారు మకాంలో వున్న ఇతర మలబారు పోలీసులతో కలసి వీరిని అదుపులోకి తెచ్చారు. తర్వాత ఉత్తరజిల్లాల డిప్యుటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు ఈసంఘటననుగురించి విచారణ జరిపారు. ప్రభుత్వం ఈ 21 మందిపైన కేసు పెట్టినది. బారిష్టరు టి. వెంకటేశ్వరరావుగారు ప్రభుత్వపక్షాన శ్రీ నాగభూషణంగారు ముద్దాయిల తరఫున వాదించారు. మొత్తం ప్రాసిక్యూషన్ పక్షాన 24 గురు సాక్షులను విచారించబడ్డారు. విచారణ 6 నెలలు జరిగింది. ముద్దాయిలందరూ సంఘటన జరిగినప్పుడు తాముక్కడలేమని వాదించారు. కాని మేజస్ట్రేటు వారందరూ దోషులని నిర్ణయించి వారికి 6 నెలల కఠినశిక్ష విధించారు. ఈమలబారు పోలీసుదళం గన్నవరంనుంచి మకాం మద్రాసుకు శాశ్వతంగా మార్చబడిన సంగతి పాఠకులకు విదితమే.

మొరాకో విప్లవనాయకుడు

కెయిరో, జూన్ 9: ఫ్రెంచి నిర్బంధంనుంచి తప్పించుకుని పారిపోయిన మొరాకో విప్లవ నాయకుడు ... నిన్న ఫరూక్ రాజును మొదటి సారిగా కలుసుకున్నారు. నా జీవితంలో చాల ఆనందకరమైన దిన మిది అన్నాడు.

బాంక్ ఆఫ్ బరోడా

మద్రాసు, జూన్ 9: బాంక్ ఆఫ్ బరోడాయొక్క మద్రాసు బ్రాంచి నేడు ఉదయం 10 గంటలకు 6 ఎర్రబాలు చెట్టి వీధిలో స్థాపించబడింది. శ్రీ కల్లూరి ... రావుగారు మద్రాసు బ్రాంచి ఆక్టింగ్ మేనేజరు. ... ఈ బ్రాంచిలో అన్ని విధములైన బాంకింగ్ వ్యాపారములు చేయబడును.

లీగు కౌన్సిల సమావేశం

పంజాబు బెంగాలుల నుంచి 190 మంది ప్రతినిధులు

న్యూఢిల్లీ, జూన్ 9: అఖిల భారత ముస్లింలీగు కౌన్సిలు సమావేశం ఈ ఉదయం 10 గంటలు దాటిన కొంచం సేపటికి ప్రారంభమైంది. వివిధ రాష్ట్రాలనుంచి అనేకమంది ప్రతినిధులు హాజరైనారు. ప్రత్యేకొహ్వానాలపై వచ్చినవారు 20 మంది వున్నారు. పంజాబు, బెంగాలురాష్ట్రాలు రెండింటి నుంచీ 190 మంది ప్రతినిధులు వచ్చారు.

మైనార్టీ హక్కుల నిర్వహణకు సంయుక్త సంఘం

లీగ్ కౌన్సిలు ఉదయం దాదాపు 4 గంటలసేపు చర్చ జరిపి, తిరిగి సాయంత్రం 7-30 గంటలకు వాయిదా పడ్డది. మొత్తం 475 మంది సభ్యులలో 400 మందికి పైగా హాజరైనారు.

జిన్నాగారి ఉపన్యాసంతో నేటి కార్యక్రమం ప్రారంభమైనట్లు తెలుస్తున్నది. బ్రిటిషు రాజ్యాంగ పథకాన్ని ప్రతిపాదించి, దానిపై సమగ్రమైన చర్చజరపవలసిందని జిన్నాగారు కోరారు. దాన్ని ఆమోదించవచ్చో, మానవచ్చో నిర్ణయించవలసింది మీరే ననికూడా అన్నాడట. అప్పుడు, బెంగాల్ పంజాబ్ ప్రతినిధులు 8 మంది చర్చలో పాల్గొన్నారు.

ఆయా ప్రాంతాలలోని అల్ప సంఖ్యాకవర్గాలకు తగినన్ని రక్షణలు వుండటం అవసరమని వీరు హెచ్చరిక చేశారట. ప్రస్తుత రాజ్యాంగ పరిషత్తు, కొత్తగా ఏర్పడే పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తు అల్ప సంఖ్యాకుల స్వేచ్ఛా హక్కుల ప్రణాళికను తయారు చేసి నిబంధంగా సంయుక్త సంఘాన్ని ఒకదాన్ని స్థాపించడం అవసరమని కూడా వీరు సూచించారట.

ఖాక్సార్ల అరెస్టు

లీగ్ కౌన్సిలు సమావేశం జరుగుతున్నచోట ప్రదర్శనలు జరపడానికి వచ్చిన ఖాక్సార్లను, ఆదివారం ముస్లిములను ఢిల్లీ పోలీసులు ఈ ఉదయం అరెస్టుచేశారు. బ్రిటిషుప్రభుత్వ పథకంపట్ల వీరు ప్రతికూల నినాదాలుచేశారు. సంపూర్ణ పాకిస్థాన్, కావలెనని కోరారు.

ఇప్పటివరకు 68 మంది ఖాక్సార్లను అరెస్టుచేశారు.

ఢిల్లీ సెక్రెటేరియట్ భవనం ముందు ప్రదర్శనలు జరిపినందుకు 14 మంది సాధువులను ఈరోజు అరెస్టుచేశారు.

ఇండొనీషియా

బటేవియా, జూన్, 9: తాత్కాలిక ఫెడరల్ ప్రభుత్వాన్ని నిర్మించే విషయంలో డచ్చి ప్రతిపాదనకు ప్రత్యుత్తరాన్ని నిన్న ఇండొనీషియా ప్రభుత్వం పంపింది. ప్రభుత్వ నిర్మాణంలోని ముఖ్య సూత్రానికి ఇండొనీషియన్లు అంగీకరించారుగాని, లింగాడ్ యాటి ఒడంబడిక ప్రకారం 1949 లో ఇండొనీషియా సంయుక్తరాష్ట్ర ప్రభుత్వం ఏర్పడేదాకా రిపబ్లిక్‌కుండే హక్కులకు భంగం కలగకుండా తాత్కాలిక ప్రభుత్వాన్ని స్థాపించ వలసివున్నదని వారు కోరినట్లు తెలుస్తున్నది. ఈ క్రింది సూచనలు చేశారు:

(1) డచ్ కమీషన్ జనరలూ, లింగాడ్ యాటి ఒడంబడిక చేర్పరచిన ఇండొనీషియన్ ప్రతినిధివర్గమూ కలిసి సమష్టిగా తాత్కాలిక ప్రభుత్వంమైన తుది నిర్ణయం సాధిక కొరకు కలిసివుంటారు.

(2) ఆ ప్రభుత్వంలో నలుగురు రిపబ్లిక్ ప్రతినిధులూ, ఇద్దరు డచ్చి ప్రతినిధులూ, రిపబ్లిక్‌కు వెలుపలి ఇండొనీషియన్ ప్రతినిధివర్గమూ, ఒక హాలెండు ప్రతినిధి వుంటారు. ఇది తాత్కాలిక భారత ప్రభుత్వాన్ని పోలి వుంటుంది.

(3) ఆర్థిక సహకారం ఏర్పడిచే విధంగా ... దేశంలోని ఆర్థికవనరుల అవసరాలను ... దక్షిణ రిపబ్లిక్కు, మిగతా భాగాలకు వాటి వాటి ఉత్పత్తుల ననుసరించి పంచాలి.

(4) జావా, సుమత్రాలలో సైనికాక్రమణకు ... డచ్ సైనికులను పంపించివేయాలి. డచ్ సహాయంతో ఒక ఇండొనీషియన్ జాతీయ సైన్యాన్ని నిర్మిస్తే అది అన్ని సైనిక సమస్యలను పరిష్కారిస్తుంది.

(5) ఇండొనీషియాకు ప్రత్యేక విదేశాంగ శాఖను నిర్మించాలి. ఈ శాఖను వచ్చేవారు ... లేదు.

మదరాసు ధరలు

మదరాసు, జూన్, 9:

వేరుసెనగ: (531 పౌ 1-కి ఎక్స్ కోస్తా గిడ్డంగులు) మెషిన్ (సేల్స్ టాక్సుతో సహా) పప్పుబజారు 129-0-0

వేరుసెనగనూనె: ఇంగ్లీషు కాండీ (500 పౌనులకు). 1-కి నాల్గు రకం

ఎక్స్ పెల్లర్ (సేల్స్ టాక్సుతో సహా) మదరాసు, వెల 278, 280-0-0

కొంకాయనూనె 38 పౌను గల డబ్బా...

అముదం మిల్ డెలివరి ఎక్స్ పెల్లర్ పర్ ఇంగ్లీషు కాండీ 500 పౌనులు గలది రు. 335-0-0.

పంచదార

1½ అండర్ శితానగర్ రు. 50-2-3

బంగారు - వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను 1-కి ఎడ్వర్డు బొమ్మ వెల 72-14-0 పెట్లాబంగారు తులం 112-6-0 మూసబంగారు 111-0-0 సీమ వెండి తులం 100-కి (రెడి) 169-0-0 తులం వెండి 1-కి 1-12-6.

నూలుధరలు

మధురమిల్సు.—20 నెం. బూడిదరంగు (10 పౌ) రూ. 12-1-0 40 నెం. (5 పౌ) రూ 8-15-0 60 నెం. 1 వ రకం (5 పౌ) రూ 18-4-0 80 నెం. బూడిదరంగు (5 పౌ) రూ 24-4-0. కోయంబత్తూరు మిల్సు.— 1½ నెం. బూడిదరంగు (60 పౌ) రూ 4-8-0 2 నెం. రూ 4-14. 4 నెం. రూ 5-0-6 6½ నెం రూ 7-7-0 8½ నెం. రూ 7-11 10½ నెం. రూ 8-14 12½ నెం. రూ 9-7-0 14½ నెం. 9-11-0. 20 నెం. 12-1-0 40 నెం. 17-14-0 60 నెం. బూడిదరంగు (5 పౌ) రూ 18-4-0 80 నెం. రూ 24-4-0 100 నెం. పయనీరు, (10 పౌ) 31-12-0 28 నెం: (10 పౌ) రూ 15-6-0 30 నెం. రూ 15-10-0 32 నెం. రూ 15-14-0.

ప్రాక్ పశ్చిమ పాకిస్తాన్ భూభాగంలో సోవియట్ ప్రాబల్యం

భారత విభజన జరిగితే అధికమవుతుందని తారకనాధ్‌దాస్

న్యూయార్కు, జూన్ 8: భారతదేశం విభాగించబడ్డ పక్షంలో ప్రాక్ పశ్చిమ పాకిస్తాన్ రాష్ట్రాలలో సోవియట్ రష్యా ప్రాబల్యం అధికం కాగలదు" అని ప్రొఫెసర్ తారకనాధ్‌దాస్ 'న్యూ యార్కు టైమ్సు'లో వ్రాసిన లేఖలో తెలియజేశాడు.

"యూగోస్లావియాపై సోవియట్ ప్రాబల్యం, యావద్యూగోస్లేవియాను ఆడ్రియాటిక్ మహాసముద్రాన్ని రష్యా ఆధిపత్యం క్రిందకు తెచ్చింది. అలాగే పాకిస్థాన్‌పై రష్యా ప్రాబల్యం ఏర్పడడం సంభవిస్తే, కరాచీ రేవుపై రష్యా ఆధిపత్యం ఏర్పడుతుందన్నమాట. కరాచి తన ఆధీనంలోకి రావడంతో, రష్యకు హిందూమహాసముద్ర ప్రవేశానికి ముఖద్వారం లభించగలదు. అంతేగాదు పరిష్యా సింధుశాఖలో సైనిక ప్రాధాన్యత కలిగిన కేలక ప్రదేశాలలో తన రక్షణపారాన్ని విస్తృతం చేసుకొనే అవకాశం కూడా రష్యకు లభిస్తుంది భారతదేశాన్ని అంటియున్న ఒక భూభాగంనుండి, ముస్లిం భారతానికి ఆయుధాలు దొంగతనంగా సరఫరా చేయబడుతున్నాయి. గోరిల్లాలకు పొరుగు దేశాలు ఆయుధాలను సరఫరాచేసి గ్రీసు అంతర్యుద్ధాన్ని యెంతతీవ్రం చేశాయో, అలాగే ఆంగ్లో-అమెరికన్ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉన్న దేశాలు ఆయుధాలను, సైన్యాలను అందచేసి ముస్లిం స్వచ్ఛంద సైనికదళాన్ని నిర్మించడం అసహజమేమీగాదు.

'ఇతర దేశాల ఆర్థిక సహాయం లేక పాకిస్తాన్ బ్రతకనేరదు'

వ్యవసాయిక పారిశ్రామిక సంపదను పరిశీలిస్తు లండన్ పత్రికలో జకరయ్యగారి వ్యాసం

లండన్, జూలై 8: "తమ రాజకీయ ఆశయాలలో దాదాపు చాలాభాగం జిన్నా, ఆయన అనుయాయులు సాధించుకోగలిగినప్పటికీ, ఆర్థికంగా బ్రహ్మాండమైన చిక్కు సమస్యలను యిప్పుడు తెచ్చి నెత్తిన పెట్టుకొన్నారు" అని లండన్‌లోని భారతీయ విద్యార్థిసంఘ అధ్యక్షుడు జకరయ్య యివ్వాళ అబ్జర్వర్ పత్రికలో ఒక వ్యాసం వ్రాస్తూ అందులో తెలియజేశాడు. "ఇన్నాళ్లుగా తామ కన్నకలలకు ప్రతిఫలంగా యిప్పుడు లభించిన యీ పాకిస్తాన్ కేవలం నామమాత్రపుదే. బెంగాల్, పంజాబు రాష్ట్రాలలో, పారిశ్రామికంగా అభివృద్ధియై భాగ్యవంతమైన భూభాగాలు పాకిస్తాన్‌కు లభ్యం కాలేదు. టీ పంటను అధికంగా పండించే రాష్ట్రాన్ని పోగొట్టుకొన్నందుకు ప్రత్యామ్నాయంగా పొందిన సిల్హెట్ జిల్లా యీ నష్టాన్ని భర్తీచేయలేదు.

వీటన్నిటిమూలంగా, నూతనంగా సృష్టికాబోయే పాకిస్తాన్ ప్రభుత్వస్థిత వారం చాలా గడ్డు పరిస్థితిలో పడుతుంది పారిశ్రామికాభివృద్ధియే ముఖ్యం. ఖనిజ సంపదా శూన్యం. ఈ రెండులేని ఎడారిలాంటి భూభాగాన్నే పాకిస్తాన్ ప్రభుత్వం పరిపాలించవలసి వుంటుంది. దేశీయాభివృద్ధికి ఆత్మావశ్యకమైన మంచి రైల్వేమార్గాలు లేవు. ఇంతకూ పాకిస్తాన్‌కు దక్కింది ఒక పెద్ద విమానాశ్రయము, సర్వసాధన సంపత్తి గలిగి విశాలమైన రేవుపట్టణం.

పైగా ప్రాక్ పశ్చిమ పాకిస్తాన్‌లను విడదీస్తూ మధ్య 1000 మైళ్ల పొడుగునా హిందూస్థాన్ భూభాగమున్నది. ఈ రెండింటిమధ్య గ్రేటుబ్రిటన్ జనాభా కన్న 1½ రెట్లు ఎక్కువ జనాభా గలిగి 3 లక్షల 40 వేల చదరపుమైళ్ల వైశాల్యం గల భూభాగమున్నది.

బయటనుంచి పెట్టుబడి ద్రవ్యం, విదేశాలనుంచి సాంకేతిక విద్యానిపుణులను తెప్పించుకొని, పరిమితంగా ఉన్న తన పారిశ్రామిక స్థానాలను వెంటనే జాతీయం చేసుకొంటేనే, పాకిస్తాన్ ప్రభుత్వం తన ప్రజల అవసరాలను తీర్చగలుగుతుంది. తన భూభాగంలో ఉన్న నదులను ఉపయోగించుకొంటే తప్ప హైడ్రో ఎలక్ట్రిక్ పవర్‌ను పాకిస్తాన్ ఉత్పత్తిచేసుకోలేదు. హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ఉత్పత్తికి అవశ్యకములైన బొగ్గు ఇనుము, నూనె యీ మూడు పాకిస్తాన్‌లో శూన్యం.

వ్యవసాయికంగా మొత్తంమీద పాకిస్తాన్ భాగ్యవంతమైనదనే చెప్పాలి. సింధు, పంజాబు రాష్ట్రాలలో, అవసరమైన దానికన్నా రెండింతలు అదనంగా గోధుమలు పండుతాయి. ఇక పోతే తూర్పు బెంగాలు అక్కడ పండే వరిపంటలో స్వయంపోషకం కాగలదు. ఇప్పటికే సొస్తవంగా ఉన్న కాలువల ఇరిగేషన్ పద్ధతిని సక్రమంగా వినియోగించుకొని అభివృద్ధి చేసుకో గలిగితే సింధు రాష్ట్రంలో ఎడారి ప్రదేశాలు సస్యశ్యామలం మౌతాయి. ప్రత్తి, గోధుమ విపరీతంగా పండుతాయి. ఈ పంటను ఎగుమతిచేసి తనకు కావలసిన ముడిపదార్థాలను తెప్పించుకొని పాకిస్తాన్ పారిశ్రామికంగా అభివృద్ధి అవడమే గాక, హిందూస్థాన్‌తో లాభసాటిగా వ్యాపారాన్ని సాగించే అవకాశంకూడా లభించగలదు.

పాకిస్తాన్‌లో చేరిన ప్రదేశాలలో యిప్పటికే ప్రత్తి జనపనార విపరీతంగా పండుతుంది. కాని కలకత్తా నగరం దక్కకుండా పోవడంతో దానితోపాటు అక్కడి ఫ్యాక్టరీలన్నీ అలభ్యంకావడం వీటి మూలంగా యీ నార ప్రత్తి పంటలను స్వయంగా వినియోగించుకొని సరుకు తయారుచేసే అదృష్టం యిప్పటికి పాకిస్తాన్‌కు పట్టులేదు. కాని పూర్వోత్తర పాకిస్తాన్ ప్రాంతానికి రాజధానికాగల ఢక్కానగరాన్ని అభివృద్ధిపరచి దానిని జూట్‌మాన్యు ఫ్యాక్టరింగు కేంద్రంగా పాకిస్తాన్ ప్రభుత్వం చేయాలి. అలాగే పశ్చిమోత్తర పాకిస్తాన్ ప్రాంతానికి రాజధానియయ్యే అవకాశంగల లాహోరు, లేక కరాచి నగరాలనుగూడా ప్రత్తిమాన్యు ఫ్యాక్టరింగు కేంద్రంగా మార్చాలి.

మొత్తంమీద యేమైనప్పటికి నగర ప్రాంతాలను పాకిస్తాన్ ప్రభుత్వం అభివృద్ధి పర్చుకోవాలి. ఇప్పటి పాకిస్తాన్‌లో ముత్తెం 8 నగరాలున్నాయి. ఎనిమిదింటిలోను 2 వేల ఫ్యాక్టరీలున్నాయి. ఈ రెండువేల ఫ్యాక్టరీలలో 2 లక్షల మంది పని చేస్తున్నారు.

ఇంతవరకూ, భారతదేశపు అంతర్జాతీయ వాణిజ్యం ఎక్కువగా బొంబాయి కలకత్తా నగరాలలోనే కేంద్రీకృతమై ఉంది. అందుచేత ప్రారంభదశలో పాకిస్తాన్‌కు ప్రపంచంతో వాణిజ్యం ఎక్కువగా లభించదు. కాబట్టి పాకిస్తాన్ లేని విదేశవాణిజ్యాభివృద్ధికి కరాచిని అభివృద్ధి చేయాలి. మధ్యప్రాచ్యానికి, యూరోప్ ఖండ దేశాలకు కరాచి చాలా సమీపంలో ఉన్నది. మంచి హార్బరు తదితర సౌకర్యాలుగూడా ఉన్నాయి. కాని నూతన పాకిస్తాన్ ప్రభుత్వం అవలంబించబోయే ఆర్థిక కార్యక్రమంపైనే ఎక్కువ ఆధారపడి ఉంటుంది. ధనికదరిద్ర తారతమ్యం అధికంగా ఉండకపోయినా, దీర్ఘకాలం వరకు తక్కువ జీవనప్రమాణంమీదనే పాకిస్తానీయులు బ్రతకవలసి ఉంటుంది. రాజకీయ కారణాలకన్నా, ఎక్కువగా ఆర్థిక కారణాలవల్లనే పాకిస్తాన్ అధినివేశ రాజ్యంగా ఉండాలని ముస్లింలీగు కోరేది. విదేశాలనుండి ఆర్థిక సహాయం కావాలి. సాంకేతిక శాస్త్రజ్ఞులు, తదితర విద్యావిషయిక ప్రవీణులు పాకిస్తాన్‌కు తప్పనిసరిగా కావాలి. భారతదేశంతో చిరకాల సంబంధం ఉండనందువల్ల, పాకిస్తాన్ రాజ్యానికి కావాల్సిన పారిశ్రామిక అవసరాలను బ్రిటన్ తీర్చగలదు. ఈ విషయం జిన్నాకు తెలుసు.

గఫార్‌ఖాన్ విజ్ఞప్తి

[1 వ పేజీ తరువాయి]

యిల్ ఖాన్, పట్టణాలు ధ్వంసమైనవి. 'శాంతియుతంగా' సాగుతున్న పుద్యమాన్ని విరమించవలసిందని నిషేధించిన విజ్ఞప్తి ఫలితంగా హజారా జిల్లాలోని నవశహరులో ఒక బజారు బజారే నాశనమైపోయింది. కోహాట్ జిల్లాలోని హంగూ పట్టణంలో సామరస్య సనాతనము జరగడానికి వెళ్లుతున్న ఖుదాయిఖిద్మత్‌గార్లపై నిన్న రాళ్లు విసరడం కూడా 'శాంతియుతంగా' జరిగినపక్షే, మర్దాన్ తహశీలులో కూడా నా అనుచరులపై ఇదేవిధమైన దుష్కృత్యం జరిగింది" (యు. పి. ఐ)

రాష్ట్రకాంగ్రెస్ కమిటి

సరిహద్దు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ జూన్ 11 వ తేదీ సమావేశం జరగబోతున్నదనీ, అందులో బ్రిటిషు ప్రభుత్వరాజ్యాంగ ప్రకటనను సమగ్రంగా పరిశీలించడం పుతుందనీ కూడా గఫర్‌ఖాన్ గారు పత్రికావిలేఖరులకు స్పష్టపరిచినట్లు ఇండియన్ అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి తెలియజేస్తున్నారు.

"స్వాతంత్ర్యం మన గుమ్మంలోకి వచ్చేసింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోడానికి మనకు ఇంకా కొంత వ్యవధిలేకపోలేదు. ఐతే, పరిస్థితులు ఈ ఇదేవిధంగా వున్నట్లయితే, మనం ఏ విధమైన ప్రయోజనాన్నీ పొందలేమోనని భయం. కాబట్టి ఈ క్లిష్టసమయంలో పఠానులందరూ ప్రస్తుత పరిస్థితులను బహు జాగ్రతగా అవగాహన చేసుకొని, లోగడ తాము చేసిన త్యాగాలకు అత్యధిక ఫలితాన్ని సాధించవలెననీ, తదను గుణమైన నిర్ణయాలు చేయవలెననీ హెచ్చరిక చేస్తున్నాను. ఇతరులకు మన పఠానుజాతిపై ప్రమేయంగాని, ఆధిక్యంగాని వుండను. వుండరాదు. పఠానులంటే వారంటేనే ఇతరులే. సరిహద్దు రాష్ట్రంలో నివసించే వారందరూ పఠానులే."

జిన్నాకు హజారాజిల్లా ముస్లిముల బాసట

పెషావర్, జూన్ 7: ముస్లింలీగు యాజమాన్యాన అబొటాబాదులో బహిరంగ సమావేశం జరిగింది. హజారాజిల్లాలోవున్న 9 లక్షలమంది ముస్లిములు త్వరలో జరుగనున్న 'రిఫరెండం'లో ముస్లింలీగుకు బలపరుస్తారని జిన్నాగారికి హామి ఇస్తూ తీర్మానించారు. పెషావర్ ఇస్లామియా కాలేజీలో పాకిస్తాన్ అభినందన దినం జరిపారు. కాలేజి ప్రిన్సిపాల్ నావబ్ మహమ్మద్ ఉస్మాన్‌గారు అధ్యక్షం వహించారు.

శరత్‌బోస్ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

సామ్రాజ్య సమితిని గురించి మాట్లాడుతున్నారు. మనం కలలుగంటున్న స్వతంత్ర భారతావనిని ఆనాటికి కొనాటికి మరచిపోతాం అంతే.

ప్రస్తుత పథకం రెక్కలకు గాని, స్వతంత్ర పఠానిస్తాన్ కావాలనే పఠానులకుగాని, స్వతంత్ర బెంగాల్ కావాలనే బెంగాలీ హిందూ — ముస్లిములకుగాని ఏమాత్రం అంగీకారయోగ్యం కాదు.

స్వతంత్ర బెంగాల్ కావలనే బెంగాలీ విజ్ఞానవంతులందరు కోరుతున్నారు. మన్య...

...సింగతికి కాంతిని ఎనలేని ఆందోళన ఈ ...హిందువులందరూ బెంగాల్ విభజనకు వ్యతిరేకులు. తూర్పు బెంగాలీ హిందువులు విభజనకు అనుకూలురనేమాట అసత్యం. నాడు చేరిన జిల్లాలను బట్టి చేసు స్వయంగా జరిపిన విచారణను బట్టి తూర్పు బెంగాల్ హిందువులు విభజనకు వ్యతిరేకులు.

బెంగాల్ ఎసెంబ్లీలోని కాంగ్రెసు సభ్యులు విభజనను గురించి పునరాలోచించాలి. కొని ఆది ప్రజాస్వామిక పద్ధతిపై జనరల్ సెలెక్షన్ కాంగ్రెస్ పని చేసి పక్షాలకు తెలుపను పంపించవలెను. ఆశ్చర్యకరంగా ... ఎక్కువ ... భారత దేశవిభజనకు బెంగాలీలు పూర్వం గా వినియోగింపబడినారు. విభజన జరిగితే అటు తూర్పు బెంగాల్‌ను తెల్ల, నల్ల దోపిడిదారులు దోచుకోగలరు. బెంగాల్ స్వతంత్ర సోషలిస్టు రిపబ్లిక్ కావాలి. హిందూ ఆధిపత్యం ఉండదన్న ముస్లింలభయమూ, ముస్లిం ఆధిపత్యం వుంటుందన్న హిందువుల భయమూ అప్పుడే తొలగిపోగలవు. ఆర్థికంగా, సాంఘికంగా, రాజకీయంగా హిందువులు ముస్లింలు అభివృద్ధి చెందగలరు. అనికూడా ఆయన అన్నారు.

భారత కమ్యూనిష్టు పార్టీ కేంద్ర కమిటీ

న్యూఢిల్లీ, జూను 8: భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సమావేశం యిప్పుడు ఢిల్లీలో జరుగుతున్నది. జూన్ 3 వ తేదీన బ్రిటిషు ప్రభుత్వం ప్రకటించిన భారత విభజన పథకంపై తమ అభిప్రాయాన్ని వెల్లడిస్తూ త్వరలోనే యీ కమిటీ ఒక తీర్మానాన్ని ప్రకటించ నున్నదని తెలుస్తోంది.

బెంగాల్ విభజన

ఢిల్లీలోని బెంగాలీ నివాసుల ఆమోదం

న్యూఢిల్లీ, జూన్ 8: జూన్ 3 వ తేదీ బ్రిటిషు ప్రభుత్వ పథకాన్ని సమర్థిస్తూ, బెంగాల్ విభజనకు ఆమోదాన్ని తెలుపుతూ, ఢిల్లీలోని బెంగాలీ నివాసులు ఈ బహిరంగసభ ఒకటి ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించారు. ఈ సభకు ఎ. సి. ఛటర్జీ అధ్యక్షత వహించాడు.

బెంగాలులో వెంటనే ముస్లింలీగ్ మంత్రివర్గాన్ని పదభ్రష్టం చేయాలని, బెంగాలులో ద్వివిధ ప్రాంతీయ మంత్రివర్గాలను గవర్నరు వెంటనే స్థాపించాలని యీ తీర్మానంలో ఉద్ఘాటించబడింది.

గాంధిజీతో పటేల్ రాజెన్‌బాబు సమాలోచన

న్యూఢిల్లీ, జూన్ 8: సర్దార్ వల్లభాయిపటేల్, డా॥ రాజేంద్రప్రసాద్ గారలు ఈ అపరాహ్ణం గాంధిజీని చూశారు.

బెంగాల్ శాసనసభ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కిరణశంకరరాయ్, డా॥ పి. సి. ఘోష్ (కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు) గారలుకూడా మహాత్ముని కలుసుకొని బెంగాల్ పరిస్థితిని వివరించారు.

హిందూ మహాసభ కౌన్సిల్ తీర్మానం

(1 వ పేజీ తరువాయి)

గ్రెస్‌వారు ఒడంబడిన దానికి హిందువులు కట్టుబడియుండరని ప్రకటించిరి.

భారతదేశము ఏకము, అవిభాజ్యము అని సభవారు పునరుద్ఘాటించి వేరుచేసిన భాగములను తిరిగి భారతయూనియనులో చేర్చినగాని దేశములో శాంతి యుండజాలదనిరి.

ఇకముందు హిందువులు అప్రమత్తులుగా నుండవలెనని, బలీయమగు హిందూ రాజ్యము ఏర్పరచుకొనవలెనని సభవారు హెచ్చరించుచు, ఇట్టి చేయనియెడల ప్రస్తుత యేర్పాటుక్రింద వారి శ్రేయమునకు భంగము కలుగుటయే గాక భారతదేశములో మిగిలినదిగూడ నష్టమగునని తెలిపిరి.

బెంగాల్, పంజాబు విభజన లక్షలాది హిందువులను సిక్కులను మహమ్మదీయుల పట్టునుండి తొలగించునని సభవారు అంగీకరించుచు బెంగాలులో హిందువులకుమహమ్మదీయులకు, పంజాబులో హిందూ - సిక్కులకు న్యాయంపబడిన ప్రాంతములు మహమ్మదీయులకు అన్యాయము కలుగచేయుచున్నవని, యింకా చాలా ఎక్కువ భూభాగమును కోరు హక్కు బెంగాలు, పంజాబులయందలి హిందువులకు సిక్కులకు కలదని ప్రకటించిరి.

అసామునందలి సిల్హెటులో రిఫరెండము వైకాను సిల్హెట్ మను సింధు హిందూ మెజారిటీ ప్రాంతాలనూ, తూర్పు బంగాళమునందలి చిట్టగాంగు కొండప్రాంతములను వర్తింపచేయవలెనని కోరిరి.

జాతీయమగు కేంద్రము

రాజ్యాంగనిర్ణయసభవారు బలీయమగు కేంద్రముతో కూడిన భారతరాజ్యాంగ విధానమును నిర్మింపవలెనని, ఈ రాజ్యాంగ విధానములో నిరసిద్ధయగు అధికారములు కేంద్రమునకుండవలెనని, సమస్త నియో...

జనవర్గము ...ఉండవలెనని, నాబాను (... మాపుట) ఏ మూపమునను పనికిరాదని తెలిపిరి.

భారత సంస్థానములు నిరాలస్యముగా భారత యూనియనులో చేరవలెనని కోరిరి.

పంజాబు, బెంగాలు విభజన సిద్ధాంతము అంగీకరింపబడినది గనుకను. బెంగాలుమంత్రివర్గము హిందువుల విజ్ఞాపనను వనిను ఇతర శ్రేయస్సులకును భంగకరమగు పనులు చేయుచున్నది గనుకను రాజప్రతినిధి వెంటనే బెంగాలు మంత్రివర్గమును రద్దుచేసి రెండు ప్రాంతీయ మంత్రివర్గము లేర్పరుపవలెనని 93 జనుల అనుమతితో చేయవలెనని సభవారు కోరిరి.

"అల్ప సంఖ్యల హిందువులు సిక్కులు భారత యూనియను వెలుపలనుందురు గనుక వారిని రక్షించు పవిత్ర కర్తవ్యము భారత యూనియనుపైనను, ప్రతి హిందువుపైనను ఉన్నది. హిందూస్థానేతర ప్రాంతములయందలి హిందువులను హింసలు పెట్టు చర్యలు, పీడించు చర్యలు భారత యూనియనుపై విరోధముజూపు చర్యలుగా పరిగణింపబడునని, ఇట్టి విరోధ చర్యలకు ఎట్టి ప్రతిక్రియలు జరుగవలెనో అట్టి ప్రతిక్రియలు జరుగునని నిర్ద్వంద్వముగా ప్రకటింపవలెను" అని తీర్మానము కోరెను.

భారతదేశమందంతట జూలై 3 తేదీ అఖండసభదినముగా జరుపవలెనని, ఆ నాడు శాంతియుతముగా హరితాళముచేసి పనులన్నీ కట్టిపెట్టి, వీలైన ప్రదేశములలో బహిరంగసభలు జరుపవలెనని సభవారు కోరిరి.

తీర్మానముపై చర్చ

ఛటర్జీగారును, డా॥ గోకుల చంద్ నారంగ్ గారును తీర్మానముపై ముచ్చటించుచు కాంగ్రెసువారు లీగు, జిన్నాగారల బెదిరింపులకు లొంగిపోయిరనీ, హిందువుల వోట్లతో అధికారములోనికి వచ్చిన కాంగ్రెసు ఎదురొడ్డు సామర్థ్యంలేనందువల్ల లొంగి పోయినదని చెప్పిరి.

డా॥ స్యామప్రసాద్ ముఖర్జీ

డా॥ శ్యామప్రసాద్ ముఖర్జీ గారు మాట్లాడుచు హిందూ నాయకులు దేశవిభజనను తిరస్కరించినప్పటికీ సమస్యను వాస్తవ దృష్టితో విచారించవలెననిరి. ఈ ఆగస్టు 15 లోపుగా దేశములో రెండు అధినివేశములు యేర్పడును. గవర్నరు జనరలు అలంకార ప్రాయుడుగా నుండును. ప్రస్తుత రాజ్యాంగ పద్ధతి ప్రకారం భారతదేశములో మధ్యాంతిక పంథుకు అధినివేశ పార్లమెంటుగా నుండును. హిందువులు సిద్ధముగా లేకపోవుటవల్ల దేశ విభజన జరిగినది. హిందూసభ తమ ప్రతినిధిసంస్థ కావలని గత ఎన్నికలలో హిందువులు ప్రకటించిరి. కనుక దేశమునందలి మధ్యాంతికవంతుకు సంపూర్ణ స్వాతంత్ర్యము నంగీకరించుటయు, భవిష్యత్తులో దేశము హిందూమయముగా నుండునట్లు ప్రభుత్వమును బలవంతపరచుటకు హిందూ జనబాహుళ్యమును ప్రబోధించుటయు హిందూ నాయకులు చేయవలసిన పనులలో ఉత్తమమైనది. కనుక ఈ సభవారు బ్రిటిషు పథకమును పూర్తిగా నిరాకరించుటకు నేను విముఖుడనై యున్నాను. పథకమును నిరాకరించిన యెడల, బెంగాల్ పంజాబు విభజనమును నిరాకరించినవారము కాము. బెంగాలు హిందువులు ముస్లిము మెజారిటీ నిరంకుశత్వము క్రిందనుండవలెనని సభవారు కోరుదురా? పథకమును నిరాకరించిన తరువాత చేయదగిన దేమోగూడ సభవారు విచారింపవలసియున్నది. అల్లాటవానను ...నికి ...వుటకును, పథకము నిరాకరణము చేయుటకును మనము సంసిద్ధులమై యున్నామా? రాబోవు రెండుసంవత్సరములలో హిందూనాయకులు హిందూ సంస్థను పట్టుదిట్టములు కల బలీయసంస్థగా చేయవలెను, హిందువుల హక్కులను ...కొనుటకు తీవ్రకృషి చేయవలెను' అని డా॥ శ్యామప్రసాద్ ముఖర్జీ గారు చెప్పిరి.

ఇతర తీర్మానములు

మధ్యాహ్న సమయమున సభవారు హిందూ మెజారిటీ రాష్ట్రములయందలి ప్రభుత్వోద్యోగములలో మహమ్మదీయుల నామమాత్రపు సంబంధించిన తీర్మానము నొకదాని నామోదించిరి. ఇట్టి రాష్ట్రములయందలి ప్రభుత్వోద్యోగములలో, ముఖ్యముగా పోలీసు, తత్సంబంధమైన శాఖలలో మహమ్మదీయుల దామాషాను వారి జనసంఖ్య దామాషాకు తగ్గింపవలెనదిగా రాష్ట్రీయ హిందూసభలు వెంటనే కోరవలెనని, అవసరమైనచో సక్రమమైనఅన్ని పద్ధతుల ద్వారా బలవంతపెట్టవలెనని తీర్మానము కోరెను. రక్షణకుగాను హిందువులకు సిక్కులకు ఆయుధము ...సంగవలెనని, జాతీయమైనంత త్వరలో హిందూ సిక్కు సైన్యము లేర్పరిచి, వారికి తగిన ...రూపమును కలదని, యువతీ యువకులకు రణవిద్య నేర్పవలెనని తీర్మానము కోరెను.

"...నాడు నిజాము సర్వాధికారం చిహ్నములు, అవి మధ్య నామమాత్రమైనప్పటికీ వెంటనే తొలగవలెను. ...

...నీ సమస్తముగా, కొర్గటుపకుమ గాని నిజాముపుమవుట నిజాముకు యెట్టి అధికారము వుండరాదు. వీరారు ప్రజల అంగీకారము లేకుండా నిజాము బ్రిటనుతో క్రొత్త ఒడంబడిక చేసుకొని, తద్వారా ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని బీరారు తనకు తిరిగి యిచ్చునట్లు చేయు ప్రయత్నములన్నిటిని బీరారు ప్రజలు ప్రతిఘటించవలెను. నిజాము చేయు యిట్టి ప్రయత్నములను హిందూస్థాన్ ప్రభుత్వము ప్రతిఘటించవలెను. ఇట్టి ప్రయత్నములు భారత ప్రభుత్వమునకు విరోధమైన చర్యలుగా భావింపబడవలెను" అని సభవారు తీర్మానించిరి.

తాతాకంపెనీ కార్మికుల సమ్మె

కంపెనీని అనవధికంగా మూసివేయుటకు యజమానుల నిశ్చయం

జమషెడ్‌పూర్, జూన్, 7: తమకు, కార్మికుల మధ్య సంప్రదింపులన్నీ భగ్నం కావడం మూలంగా, టాటా ఇంజనీరింగు అండ్ లోకోమోటివ్ కంపెనీలో యజమాన్లు కంపెనీని అనవధికంగా మూసివేయడానికి నిశ్చయించారు. కార్మికులు పనిలోకి వచ్చికూడా జూన్ 2 తే నుంచి పనిచెయ్యకుండా సమ్మె చేస్తున్నారు. కార్మికులు తమపైన దౌర్జన్యానికి తలపడతారనే భయంచేత, కంపెనీ సిబ్బంది మేనేజరుకూడా పనికి రావడం మానివేశాడు.

చేనేత మజూరీల కంట్రోలు విధానం

చెన్నరాష్ట్ర ప్రభుత్వానికి పట్టాభిగారి సలహా

నిడుబ్రోలు, జూన్, 7: చేనేత మజూరీలను నిర్ణయించుటయు, చేనేతవస్త్రాలపై ముద్రలు వేయడము ఉత్పత్తిదారులకు గానీ, వినియోగదారులకుగానీ ఏవిధంగానూ ప్రయోజనకారి కాకపోవడమే కాక, చేనేత పరిశ్రమకు అపారమైన హాని కలిగిస్తుందనీ, కనుక ఆవిధానాన్ని అమలు జరపడం వాయిదా వేయవలసిందనీ డాక్టరు పట్టాభిగారు చెన్నరాష్ట్ర ప్రభుత్వానికి సలహా ఇచ్చినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

అంతేకాక, ప్రభుత్వం చేనేత కాంగ్రెసువారు సూచించిన మార్గాంతరాన్ని సరకుచేయక ఆవిధానాన్ని అమలువేయడానికే పూనుకొనేట్లయితే ధరల కంట్రోలుకు ప్రతికూలంగా సత్యాగ్రహం చేయవలసినదని డాక్టరుగారు చేనేత కాంగ్రెస్ ప్రతినిధులకు సలహా ఇచ్చినట్లు కూడా తెలుస్తున్నది. (స్వ. వి.)

ఏలూరు దేవాలయాలలో హరిజన ప్రవేశం

కూర్మయ్యగారి ఉపన్యాసం

ఏలూరు, జూన్ 8: ఏలూరు పట్టణంలోని ముఖ్య దేవాలయములైన జనార్దన స్వామి కోవెల, కన్యకా పరమేశ్వరి కోవెల, సంతాన వేణుగోపాలస్వామి కోవెలల్లో ఈనాడు హరిజనులకు ప్రవేశం లభించింది. హరిజనాభ్యుదయ శాఖా మంత్రి కూర్మయ్యగారు ఈ దేవాలయాలలో అర్చన జరిపారు.

శ్రీ మాగంటి బాపినీడు, యం. ఎ., రాజా గారలతో ఈ రోజు మెయిలులో కూర్మయ్యగారు ఏలూరు వచ్చారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సూర్యనారాయణగారు స్టేషన్‌లో వారికిస్వాగతమిచ్చారు. వెంటనే ఈ బృందం అంతా జనార్దనస్వామి కోవెలకు వెళ్ళింది. ఆలయ ధర్మకర్త శ్రీ పుల్లా సత్యనారాయణగారు మంత్రిగారికి స్వాగత మిచ్చి దేవాలయములోనికి తీసుకవెళ్లారు. మంత్రిగారు జనార్దన స్వామిని ఆరాధించి ప్రసాదం పుచ్చుకున్నారు. అక్కడ ఏర్పాటు చేయబడిన బహిరంగసభలో శ్రీ బాపినీడు, శ్రీ సూర్యనారాయణ, శ్రీ చంద్రశేఖరం గారలు మాట్లాడినారు. కూర్మయ్యగారు ఉపన్యసిస్తూ ఏలూరు చరిత్రలో ఇది గొప్ప దినం అన్నారు. ఈ నాడు దేశములో హిందూ-ముస్లిం మతకలహాలు జరుగుతున్నవంటే, కారణం హిందూమతంలోని అంటరానితనమే. మనదేశంలో వున్న 10 కోట్ల మంది ముస్లిములు ఏ దేశాన్నుంచో రాలేదు. ఇక్కడ అస్పృశ్యులుగా భావింపబడుచున్నవారే ఇస్లాంమతం పుచ్చుకున్నారు. ఇప్పుడు హరిజనులకు తమ ఆలయాలలోను, తమహృదయాలలోను స్థానమిచ్చి హిందువులు హిందూమతంలోని కల్మషం కడిగివేస్తున్నారు. ఇది మంచిదే. దీనివలన హిందూమతం సంఘటితపడగలదు. హరిజనులందరూ హిందువులే. దేవాలయ సొమ్మంతా హిందూ మత ప్రచారానికే వినియోగించాలనికూడా ఆయన అన్నారు. శ్రీ బాపినీడు గారు హరిజనులకు చేసిన సేవను ఆయన ఉగ్గడించారు. తరువాత కన్యకా పరమేశ్వరి ఆలయానికి, వేణుగోపాలస్వామి ఆలయానికికూడా మంత్రిగారు వెళ్లారు.

మంత్రి చంద్రమౌళిగారి పర్యటన

ఉరవకొండ, జూన్ 7: నిన్న సాయంత్రము 4 గంటలకు మద్రాసు ప్రభుత్వ మంత్రులు చంద్రమౌళిగారు, సీతారామరెడ్డిగారు వజ్రకరూరునుంచి ఉరవకొండకు వచ్చిరి. ఏనుగ అంబారీమీద త్రివర్ణ పతాకమును ప్రతిష్ఠించి ఊరేగించిరి.

ఉరవకొండలోని 15సంఘములవారు వినతిపత్రములర్పించిరి. 6 వేలమంది జనులు హాజరైరి. రాయదుర్గంనుండి 2 వేల సంతకాలతో ఒక మహాజరునుమలచి నీటిసప్లయి కొరకు నిప్పాణి గారు సమర్పించిరి. చంద్రమౌళిగారు ఉపన్యసిస్తూ మంత్రాంగం మాదే అయినప్పటికీ తంత్రాంగం ఇంకా బ్రిటిషువారిదేయని చెప్పిరి. లోకలుబోర్డు చట్టం పూర్తిగా మారవలె నన్నారు. సీతారామరెడ్డిగారు నాలు సమస్యను పరిష్కరించుటకు అందరూ తోడ్పడవలెననిరి. నేటిఉదయం మంత్రులు కల్యాణదుర్గం వెళ్లిరి. (స్వ. వి.)

"పంజాబు సమైక్యతను రక్షించండి"

సిక్కులకు సర్ ఫిరోజ్‌ఖాన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 7: సర్ ఫిరోజ్ ఖాన్ నూన్‌గారు నేడీ ప్రకటన చేశారు:

"బ్రిటిష్ ప్రభుత్వ నూతనపథకాన్ని గురించి సమాలోచనలు జరపడానికి సిక్కు ప్రతినిధులు రేపు సమావేశం కానున్నారు. తమ రాజకీయ వాంఛలను సఫలం చేసుకొనగలందులకై సిక్కులు యీ ఆఖరుక్షణంలోనైనా పంజాబు ముస్లింలతో చేరిపోవలెనని చేసే తరుణంలో మళ్లీ ఒక పర్యాయం విజ్ఞప్తి చేయదలుచున్నాను. సిక్కులతో సమాధానపడి వారి కోరికలను సంతృప్తిపరచడానికి మేము సర్వదా సంసిద్ధులమే. కాని దురదృష్టవశాత్తు, మేము సుహృద్పూర్వకంగా చేసే ప్రతి ప్రతిపాదనకూ యేదో ఒక విధంగా అపార్థం కల్పించి మారుమాట లేకుండా తిరస్కరించడమే తమ విధానంగా పెట్టుకొన్న కొందరి చేతుల్లో సిక్కులు తమ భవిష్యత్తును అప్పగించి పెట్టారు. మొదటిసారి ఎన్నికలు పూర్తియై మంత్రివర్గ నిర్మాణం విషయం ఆలోచనకు వచ్చినప్పుడు, మంత్రివర్గంలో సిక్కులు గనక పాల్గొంటే, ముస్లింలకు సిక్కులకు సరిసమానంగా సీట్లు ఇవ్వబడతవని నేను వాగ్దానం చేశాను.

కాని కాంగ్రెసు ప్రతినిధులులేని మంత్రివర్గంలో తాము పాల్గొనమని సిక్కులు నా ప్రతిపాదనను నిరాకరించారు. పంజాబులోని సిక్కులసమస్య, ముస్లింలు సిక్కులూ కలసి పరిష్కరించు కోవలసిందేగాని దీనితో అన్యుల ప్రమేయంలేదు. సిక్కులకు కొంత సౌజన్యం ఉంటే ఈ సమస్యను సులభంగా పరిష్కరించ వచ్చును. పంజాబు విభజన సిక్కులకే వినాశకరం; ముస్లింలకు ఎలాగైనా హాని కలిగించాలనే ఉద్దేశ్యంతో సిక్కులు ఆత్మహత్యకు సైతం ఒడిగడుతున్నారు. సిక్కులు తూర్పు పంజాబును పాకిస్తాన్ ఫెడరేషన్‌లో అంతర్భాగంగా ఉంచడానికి సమ్మతించేయెడల మేము పంజాబు విభజనకు తప్పకుండా అంగీకరిస్తాము.

జలంధర్ డివిజన్‌ను పంజాబులో ఉండనిచ్చే పక్షంలో, సిక్కులకు కావలసిన యావత్తు అధికారాలూ హామీలూ మేము ఇవ్వడానికి సంసిద్ధంగా ఉన్నాము. కాని ప్రస్తుతం వారు కోరుతున్న పద్ధతిన రాష్ట్రవిభజన జరిగితే మాత్రం అది ఉత్తరోత్తరా వైషమ్యాలకుదారితీయకతప్పదు. తూర్పు పంజాబును ఆర్థికంగా స్వయం పోషకం చేయగలందులకై మీరట్ డివిజన్‌ను కూడా అందులో చేర్చివేయడానికి సంకల్పిస్తున్నారన్న విషయం సిక్కులకు ఈ పాటికి తెలిసే ఉంటుంది. తూర్పు పంజాబులో ఈ డివిజన్‌ను చేర్చడం సిక్కులకే హానికరం; ఎందుకల్లనగా మొత్తం జనాభాలో సిక్కు జనాభా నిష్పత్తి అప్పుడు ఇంకా తక్కువైపోతుంది; సిక్కులు నిస్సహాయులైన ఒక క్షుద్ర అల్పసంఖ్యాకవర్గం హోదాలో శాశ్వతంగా పడిఉండవలసి వస్తుంది. కాబట్టి ఆయా చిక్కులన్నీ దృష్టిలో ఉంచుకొని, సిక్కులు ఈ సమస్యను విద్వేషరహితంగానూ ప్రశాంతంగానూ పరిశీలించగలరని ఆశిస్తున్నాను. కాబట్టి ఇప్పటికైనా పంజాబును సమైక్యంగా ఉంచడమే తమకు లాభకరమని గ్రహించి, సిక్కులు మాతో పరస్పర సమస్యల పరిష్కారానికి రాయబారాలు జరుపగోరే పక్షంలో మేమందుకు సిద్ధంగానే ఉన్నాము. సిక్కులు దేశంలో ఏర్పడిన నూతన పరిస్థితులను పురస్కరించుకొని తమ పూర్వవిధానాన్ని సవరించుకోగలరనీ, సైనికంగా తమకు పొరుగువారున్నూ స్వాభావికంగా తమకు సన్నిహితులున్నూ అయిన పంజాబు ముస్లింలలో చేరిపోగలరనీ విశ్వసిస్తున్నాను.


సిక్కులకు పాకిస్తాన్‌లో జాతీయావాసం

మామ్‌డోట్ నవాబు ప్రకటన

లాహోరు, జూన్ 8: పంజాబు ముస్లింలీగు అధ్యక్షుడైన ఖాన్ ఇఫ్తికార్ హుస్సేన్ ఖాన్‌గారు నేడొక ఇంటర్వ్యూలో ఇలా అన్నాడు:—

సిక్కులు ముస్లింలీగుతోనే గనుక రాజీ చేసుకొని ఉంటే, వారికి పాకిస్తాన్‌లో ఒక జాతీయావాసం తప్పకుండా లభించి ఉండేది. సంపూర్ణమైన మత స్వాతంత్ర్యము సాంస్కృతిక స్వేచ్ఛకూడా లభ్యమై ఉండేవి. కాని దురదృష్టవశాత్తు వారు హిందూ కాంగ్రెసుతో కలిసిపోయి నేస్తితిమీదకి తెచ్చుకున్నారు."

బ్రిటిష్ ప్రభుత్వ నూతన పథకాన్ని గురించి ప్రస్తావిస్తూ, మే 16 వ తేదీ అమాత్యత్రయ పథకంకంటె ఇది మెరుగైనదనీ ఈ కొత్త ప్లానువల్ల ముస్లిములకు తమ చిరవాంఛితమైన పాకిస్తాన్ లభించి నట్లు గనుక... ఆయన అన్నాడు.





'క్విట్ ఇండియా నినాదం బ్రిటిష్ వారిపై ఏటంబాంబువలెపనిచేసింది'

నెల్లూరు పౌరసభలో రివెన్యూ మంత్రి కళా వెంకట్రావుగారి ఉపన్యాసం

ప్రత్యేకరాష్ట్రం వచ్చితీరుతుందనీ, సమగ్రరైతుశాసనం చేస్తున్నామనీ హామీ

నెల్లూరు, జూన్ 8: "సమైక్య భారత వర్గాలకై మన జాతీయ నాయకులు ఇంతకాలమూ పాటుపడినా, ఖండీభూతమైన భారతదేశముయొక్క స్వరాజ్యాన్ని అంగీకరించే పరిస్థితులు ఏర్పడినాయి. పారతంత్ర్యము ఏవిధంగానైనా నిర్మూలించాలనే సంకల్పంతోనే ఈ ఏర్పాటును మనం అంగీకరించారు. కాని, రక్తపాతం అనేదిలేకుండా, విప్లవం అనేదిలేకుండా, ఒక్క తుపాకీ పేల్చి అనేదిలేకుండా భారతదేశ స్వాతంత్ర్యోద్యమంలో అరు సత్యాగ్రహ సమరాలు నడిపి, ఆటంబాంబుకు వది ఆటంబాంబుల విలువైన 'క్విట్ ఇండియా' అనే మాటలతో బ్రిటిషువారిచేత "ఈ దేశం వదిలిపోతున్నాము" అని అనిపించిన లోకోత్తరపురుషుడు, పురుషోత్తముడైన గాంధీజీ జీవించివుండగానే విభక్తమైన భారతదేశం సమైక్యం కాగలదని ఆశిస్తున్నాను. ఈ ఆంధ్రరాష్ట్రం రావడానికిగూడా పరిస్థితులు సులభమై ... [illegible]

... వం తుపాకీ పేల్చి అనేది లేకుండా స్వరాజ్యం రావడం చరిత్రాత్మకమైన అపూర్వ విషయం. ... అమెరికా ... బాంబు పనిచేస్తే 'క్విట్ ఇండియా' అనే రెండు పదాలు బ్రిటిషువారిపై వది ఆటంబాంబుల పనిచేసి మేమువెళ్లి పోతాము. అని చెప్పించేస్థితికి తెచ్చినయి.

దేశభక్తులు:దేశద్రోహులు

ఈ సందర్భంలో ఒక్క విషయం మనవి చేస్తున్నాను. ఇతఃపూర్వం దేశభక్తులని పొగడబడి పూలమాలలు స్వీకరించినవారికే దేశద్రోహులనీ, ఆంధ్రరాష్ట్ర ద్రోహులనీ, ప్రజాద్రోహులని ప్రకటించబడుతున్న పరిస్థితులు జరిగినవాస్తవం మీకు తెలుసును. ఈ సంఖ్యలో అగ్రనాయకత్వము నాకుగూడా ఉన్నదని మీకు తెలుసును. (నవ్వు) ఈరోజున మీరు ఒక్క విషయం ఆలోచించాలి ... [illegible]

... పాశ్వసనం ఉండేది. ... ఫిబ్రవరి 11 తేదీ ప్రకాశం ప్రభుత్వం తయారుచేసిన బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టడానికి, దాన్ని సెలక్టు కమిటీకి పంపడానికి అంగీకరించాము. ఆ సందర్భంలో నేను చేసిన సహాయానికి "ధన్యుడను, వెంకట్రావు" అన్నారు ప్రకాశంగారు. 1937 లో జమీందారీల ... [illegible]

... పని ఏమీ జరగలేదు. ... 84 లక్షలు ఇచ్చివేశాము. ... సేవ చెయ్యడం మంచిది. నేను పదవి శాశ్వతం అనుకోవడం లేదు. ... [illegible]

"ఆంధ్రకేసరికిజై" "కళా వెంకట్రావుకుజై" అన్న నినాదాలతో సభముగిసింది

నెల్లూరులో స్వాగతం

[illegible]

ఆంధ్రరాష్ట్రం

[illegible]

రైత్వారీరైతులు

[illegible]

సహకార సంఘాలు

[illegible]

ఇదరు విధానం

[illegible]

భూమి శాసనాలు

[illegible]

స్వచ్ఛంద సేవాదళ శిబిర ప్రారంభోత్సవం

[illegible]

హరిజనుల రావు బారం

[illegible]

జమీన్ రైతు విందు

[illegible]

... పత్రికా ప్రతినిధులువచ్చిరి.

వెంకట్రామానాయుడుగారు జమీన్ రైతుపుట్టు పూర్వోత్తరములను, ఈ ఉద్యమానికి, ప్రకాశం, రంగా, వెంకట్రావు గారలు చేసిన సహాయమును ప్రశంసించిరి. త్వరలో మంత్రిగారు శాసనము చెయ్యవలెననియు, ఈనాముల వదలరాదనియు విన్నవించిరి.

జమీందారుల పెట్టుకష్టములు నివారించవలె నిరి. ... జమీను రైతు కృషి చేయుదురని.

మంత్రిగారు ఈనెల 12 వ తేదీలో జమీను రైతులకు ... కలుగ గలదని.

మంత్రిగారికి ... 6 వ ... స్వాగత మిచ్చి అల్పాహారవిందు చేసిరి.

వర్కింగ్ కమిటీ

శ్రీ ... నిన్న జరిగిన కాంగ్రెసు వర్కింగ్ కమిటీలో శ్రీ గోపాలరావు, రాఘవరెడ్డి, కృష్ణారావు, సుబ్బారెడ్డి, ... వెంకటరెడ్డి, ... కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ... [illegible]

Edited, Printed [illegible] Prasad at the Andhra Patrika [illegible], G. T. Madras

దేశంలో చిరకాలం సంఘర్షణ తప్పదు

ఆంధ్ర మహిళాసభలో సర్ సి. ఆర్. రెడ్డిగారి ప్రసంగం

చెన్నపురి, జూన్ 9: భారతదేశంలో చిరకాలం సంఘర్షణ తప్పదని చెప్పుతూ, శాంతి నెలకొల్పవలెనంటే బలిష్ఠమైన కేంద్ర ప్రభుత్వం, పారిశ్రామికాభివృద్ధి, విజ్ఞానవ్యాప్తి అవసరమని ఆంధ్రవిశ్వకళాపరిషత్తు వైస్‌చాన్సలర్ సర్ కట్టమంచి రామలింగారెడ్డిగారు నిన్న సాయంకాలం ఆంధ్ర మహిళాసభ ఏర్పాటు చేసిన సన్మానం సందర్భంలో చెప్పిరి. శ్రీ చింతకుంట రాఘవరావుగారు అధ్యక్షత వహించిరి. మద్రాసు శాసనసభ ఉపాధ్యక్షురాలు శ్రీమతి అమ్మన్న రాజా, మద్రాసు స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ కె. మాధవమీనన్‌గారు, వారి సతి శ్రీమతి కుట్టిమాలు అమ్మాళ్ గారు, శ్రీమతి రాధాబాయి సుబ్బరాయన్‌గారు డా॥ శ్రీమతి ముత్తులక్ష్మిరెడ్డిగారు, డా॥ బి. వి. నారాయణస్వామినాయుడుగారు, శ్రీ విస్సా అప్పారావుగారు, శ్రీ నామిడి వెంకటరంగయ్యగారు మొదలైన పలువురు ప్రముఖులు సభకు వచ్చిరి.

అల్పాహారం అనంతరం శ్రీమతి గుమ్మిడిదల దుర్గాబాయిగారు ఆంధ్రమహిళాసభ తరఫున సర్ రామలింగారెడ్డిగారికి సన్మానపత్రం చదివిరి. అధ్యక్షులు శ్రీ రాఘవరావుగారు ఆంధ్రమహిళాసభ పుట్టుపూర్వోత్తరాలను విస్తరించి చెప్పిరి. శ్రీమతి దుర్గాబాయిగారు ఆంధ్రమహిళా విద్యాలయ నివేదికను చదివిరి.

శ్రీమతి రాధాబాయి సుబ్బరాయన్‌గారు దేశాభ్యుదయానికి పాటుపడుటలో స్త్రీలు నిర్వహించవలసిన బాధ్యత గురుతరమైనదనీ, స్త్రీలు ఏకాంతవాసం విడిచి ఉద్యమరంగాలలో ప్రవేశించినగాని వాస్తవమైన అభ్యుదయం అసంభవమనీ చెప్పిరి.

రాజనీతిజ్ఞులైన సర్ రెడ్డిగారు రాజకీయాలలో పునఃప్రవేశించి దేశం రాజకీయోన్నతికి పాటుపడవలెనని శ్రీమతి రాధాబాయిగారు సూచించిరి.

సర్ రెడ్డిగారు సన్మానానికి సమాధానమిస్తూ, ఆంధ్రమహిళా సభను స్థాపించిన వ్యక్తి తను శిష్యురాలైనందుకు సంతసం వెలిబుచ్చిరి. ఆంధ్ర విశ్వకళాపరిషత్తులో మహిళా విద్యాభివృద్ధికి శ్రీమతి దుర్గాబాయిగారు తోడ్పడవలెననీ ముఖ్యంగా విశ్వకళాపరిషత్తు కేంద్రంలో స్థాపించదలచియున్న విద్యార్థినీ వసతి గృహానికి ఆమె సహాయం అవసరమనీ చెప్పిరి.

నిపుణులు విజ్ఞానవంతులు అయిన రెడ్డిగారు తిరిగి రాజకీయాలలో ప్రవేశించవలెనని శ్రీమతి రాధాబాయిగారు చేసిన సూచనకు సమాధానమిస్తూ ఈనాటి పార్టీ రాజకీయాలలో విద్వాంసులు మేధావులు అవసరమా అని ప్రశ్నించిరి. రాజకీయాలలో రెండు అంతస్థాలున్నవి. ఒకటి ఆదర్శప్రాయమైనది. రెండవది కార్యాచరణకు సంబంధించినది. మొదటి శాఖనుండి తామెప్పుడూ విరమించలేదు. ఇక రెండవశాఖకు తమ ప్రకృతి విరుద్ధమైనది. 1936 లో మిశ్రమ ప్రభుత్వాలు నిర్మించబడాలని సర్ రెడ్డిగారు వాదించిరి. కాని నాయకులు వారి అభిప్రాయంతో ఏకీభవించలేదు. ఇప్పుడు నాయకులు వాని కోసమే సర్వశక్తులూ వినియోగించుచున్నారు.

భారతదేశ సమస్య స్వాతంత్ర్యసాధన మాత్రమే కాదనీ, దేశైక్యతకే ముప్పువస్తున్నదనీ రెడ్డిగారు 1938 లోనే చెప్పిరి. కాని అప్పుడు ఎవరూ చెవినిపెట్టలేదు. ఇప్పుడు నిరూపించబడింది.

అందువల్ల మన ఆదర్శ ప్రమాణాలను సవరించుకోవలసి ఉందని తోచక తప్పదు. ఒక శతాబ్దంనుంచి కలలుకన్నట్టి ఆశయాలు నేడు భిన్నమైనవి. నూతనశకం ఉదయించింది. భారతదేశంలో జీవితం సంకటభూయిష్ఠమై [illegible] ఉన్నది. [illegible] కాలంనుంచి మన కలవడిన జీవితవిధానం పూర్తిగా మారనున్నది. ఈ మార్పుల [illegible] గ్రహించి నట్లు లేదు.

భారతదేశంలో శాంతిస్థాపనకు ఇంతవరకూ బ్రిటిష్ సామ్రాజ్యబలం తోడ్పడింది. బ్రిటిష్‌బలం ఈదేశాన్ని విడిచిన నాడు శాంతిని కాపాడుశక్తి ఎక్కడుంది? ఏ రాజ్యాంగంగాని, ఏ ప్రభుత్వంగాని స్వయంప్రకాశం కాదనీ, శాసనాన్ని [illegible] చేసే ఉంటుందనీ ఏ రాజనీతి విద్యార్థికి గాని తెలియకపోదు. [illegible] రాజ్యాంగానికి విలువ ఉండదు. అందువల్లనే భారత రాజ్యాంగ [illegible] సర్వస్వతంత్రం, స్వయంశక్తిసంపన్నం కావాలి, వాస్తవమైన రాజ్యాంగ సంస్కరణలు జరగవలసిన రంగం వేరే ఉన్నదని సర్ రెడ్డిగారి విశ్వాసం. 1948 జూన్‌లో [illegible] భారతదేశం [illegible] పాకిస్థాన్ [illegible] బలప్రయోగంపైనే ఆధారపడి వుంటుంది.

[illegible] రాజ్యాంగవిధానాన్ని [illegible] ఆధారం ముస్లింలీగ్ బలప్రయోగం, తత్ఫలితమైన అరాచకం.

పరిస్థితుల ననుసరించి దేశవిభజనకు కాంగ్రెస్ అంగీకరిస్తున్నదని నాయకులు చెప్పినారు. పరిస్థితుల ననుసరించి అని చెప్పినా, బలప్రయోగానికి లొంగి అని చెప్పినా ఒక్కటే. ఒకసారి బలప్రయోగానికి సఫలితం కలిగితే, ఇంక బలప్రయోగానికి స్వాగతం చెప్పినట్లే. బలప్రయోగం ఎప్పుడాగుతుంది?

ఇకముందు భారతదేశంలో జీవితం శాంతియుతంగా ఉండకతప్పదు. దీర్ఘకాలం సంఘర్షణ అనివార్యం. దేశంలో శాంతి నెలకొల్పాలంటే గ్రామస్వరాజ్యంవంటి ఆశాజనక వర్గాలవల్ల సాధ్యంకాదు. విజ్ఞానం, పరిశ్రమలు అభివృద్ధికావాలి. అవి సర్వసమస్యలనూ పరిష్కరించగలవు. వానికోసమే ఆంధ్ర మహిళాసభవంటి సంస్థలు పాటుపడాలి. అట్టి రాజకీయాలను సర్ రెడ్డిగారు విడిచిపెట్టలేదు.

తరువాత డా॥ ముత్తులక్ష్మిరెడ్డిగారు సర్ రామలింగారెడ్డిగారికి పుష్పమాల వేస్తూ, సర్ రెడ్డిగారు అధికారంలో నిర్వహించుచున్న విద్యావిధానమే ప్రస్తుత [illegible] అరాచకానికి మూలమనీ, ముందుగా ఈ విద్యావిధానాన్ని విద్యార్థుల సుసరించాలనీ చెప్పిరి. భారతదేశ ఐక్యతకు ఎన్నటికీ భంగం కలగదు! ఐక్యభారతాదర్శాలను ప్రతిభవించిన గాంధీమహాత్ముని ఆధ్యాత్మిక శక్తియే శాంతిని స్థాపించగలదని డా॥ ముత్తులక్ష్మిరెడ్డిగారు చెప్పిరి.

గాన, నృత్యాభినయాలతో సభ ముగిసింది.

ఉత్తర విశాఖ నీటిపారుదల స్కీములు

పబ్లికువర్క్సు మంత్రివద్దకు రాయబారం

మదరాసు, జూన్ 7: శ్రీయుతులు బి. నాగేశ్వరశాస్త్రి పి. యజ్ఞేశ్వరశాస్త్రి [illegible] చంద్రయ్యనాయుడుగార్లు యీ దినం మదరాసు పబ్లికువర్క్సు మంత్రి శ్రీ యం. భక్తవత్సలంగారిని కలుసుకొని ఉత్తరవిశాఖజిల్లాలో వంశధారా నాగావళి యిరిగేషను స్కీములను కార్యక్రమంలో తలపెట్టి అములుజరుపవలసిన అవసరము కలదని విన్నవించిరి. ఇటీవల యిరిగేషను స్కీములనుగూర్చి పత్రికలలో ప్రకటితమైన వార్తలంతు వంశధారా నాగావళి స్కీముల ప్రస్తావనలేకపోవుటచేత జిల్లావాసులు ఆందోళనపడ్డారని రాయబారంవారు చెప్పగా ప్రభుత్వం అనుమతించియున్న స్కీముల పేర్లన్నీ ప్రకటించడం సాధ్యం కాదనియు, నాగావళి, వంశధారా స్కీములేగాక ఉత్తరవిశాఖలో యింకా మరికొన్ని యితర నీటిపారుదల స్కీములను కూడా నిర్వహించుటకు ప్రభుత్వం ఉద్దేశించి అందునిమిత్తమై ప్రత్యేక సిబ్బందిని సయితం యిదివరకే నియమించియున్నదనియు మంత్రిగారు సెలవిచ్చిరి.

శ్రీ వి. వి. గిరిగారు

చెన్నపురి, జూన్ 7: సింహళంలో భారత ప్రభుత్వ ప్రతినిధిగా నియమింపబడిన శ్రీ వి. వి. గిరిగారు జూన్ 14 వ తేదీని మద్రాసునుంచి ఢిల్లీ వెళ్లి అక్కడ భారత ప్రభుత్వపు విదేశాంగశాఖా సభ్యుడు పండిట్ జవహర్లాల్ నెహ్రూను కలుసుకొని, తిరిగి జూన్ 20 వ తేదీకి మద్రాసు వచ్చెదరు. జూన్ ఆఖరువారంలో శ్రీ గిరిగారు సింహళం వెళ్లగలరు.

శ్రీ గిరిగారిని అభినందించుచూ, శ్రీ యం. యస్. ఆనే, భారత ప్రభుత్వ సభ్యుడు శ్రీ జగజీవనరాం, భారతదేశంలోని ఆస్ట్రేలియన్ హైకమీషనరు సి. టి. మూడీ, సిలోన్ ఇండియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొండమన్, సింహళ మాజీమంత్రులైన ఎ. యస్. పెరీరా, పేరి సుందరంగార్లు, మద్రాసు మంత్రులు యం. భక్తవత్సలం, బెజవాడ గోపాలరెడ్డిగార్లు, ఒరిస్సామంత్రి విద్యానందకానంగోగార్లు శ్రీ గిరిగారికి లేఖలు వ్రాసిరి.

ప్రభుత్వపు బస్సులు

చెన్నపురి, జూన్ 8: [illegible] లోని [illegible] స్ట్రీట్‌నుంచి బయలుదేరి [illegible], [illegible], ఆర్మేనియన్ స్ట్రీట్ మెడికల్ కాలేజీకి చేరును, సాయంకాలం నాలుగు బస్సులను నేటినుంచి ప్రభుత్వం నడుపుచున్నది.

పుల్లెల శ్యామసుందర సంస్మరణదినం

పలాసా, కోటబొమ్మాళి జూను 6: ఉత్తర విశాఖ కాంగ్రెసు ప్రెసిడెంటుగారు అబ్దుల్ [illegible] విశాఖ జిల్లా కాంగ్రెసు ప్రెసిడెంటుగారు [illegible] కృష్ణగారును కలసి యిలా ప్రకటించుచున్నారు. [illegible] కినాను ఉద్యమమునందు నాయకత్వము వహించి [illegible] సంపాదించిన పుల్లెల శ్యామసుందరం గారి సంస్మరణదినమును జూను 15 తేదీని జరుపవలెను.

బి. అండ్ సి. మిల్సు సమ్మె పరిస్థితి

చెన్నపురి, జూన్ 8: బకింగ్‌హామ్ అండ్ కర్నాటిక్ మిల్సు కార్మికుల సమ్మెను [illegible] మద్రాసురాష్ట్రీ ట్రేడ్ యూనియను కాంగ్రెసు నిర్మించిన రాయబారవర్గం నిన్న సమావేశమై సమ్మె విరమింపుటకు ముందు ప్రభుత్వం ఈక్రింది షరతులను అంగీకరించవలెనని తమ అభిప్రాయమని తీర్మానం చేసింది:

1. కార్మికులకు [illegible] వేతనం [illegible].

2. [illegible] జీవన ప్రమాణ సంఖ్యలో [illegible] పెరుగుదలను నాలుగింట [illegible].

3. ఆగస్టు 1942 లో బర్తరఫ్ చేయబడిన 62 మంది కార్మికులను వారి పదవులలో తిరిగి పనిలో చేర్చుకొనుట.

4. సమ్మె విరమింపబడిన వెంటనే అంగ్లివిరోధకుల [illegible], తదితరులను విడుదలచేయుట.

5. ఇకముందు ఏ కార్మికునిపైనా చర్య తీసుకోకూడదు.

సమ్మె విరమింపబడిన పక్షంలో వచ్చే వారం ట్రేడ్ యూనియనుల ప్రతినిధుల నందరను సమావేశపరచవలెనని రాయబారవర్గం నిశ్చయించింది.

గృహవసతిలోపం గురించిన సమాచారం

చెన్నపురి, జూన్ 7: చెన్నరాష్ట్రంలోని బస్తీలలో గృహవసతి లోటువల్ల ఎంత యిబ్బంది వున్నదో, ఎన్ని నూతన గృహములు అవసరమో, మొదలైన సమాచారమునంతనూ తెలపవలసిందని మద్రాసు ప్రభుత్వం జిల్లాకలెక్టర్లకు ఉత్తరువు చేసింది. నూతన గృహములు నిర్మించుటకు ఎంతభూమిని సేకరించవలెనో కూడ సమాచారం తెలుపగోరిందట.

పత్రికల కాగితం

చెన్నపురి, జూన్ 7: వార, పక్ష, మాసాది పత్రికలు న్యూస్‌ప్రింట్ తప్ప ఇతర కాగితాన్ని భారతప్రభుత్వానుమతి లేనిదే ఉపయోగించరాదని నిషేధించుచూ మద్రాసు రాష్ట్రీ పేపర్ కంట్రోలర్ ఉత్తరువు చేసిరి.